
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
20
శుక్రవారం 11 ఆగస్టు 2017



ఆరోగ్యంగా ఉంటేనే.. 20

అన్ని రంగాల్లో రాణింపు

- ప్రతీ పిల్లవాడికి ఏడాదిలో రెండు సార్లు అల్బెండజోల్ మాత్రలు వేయాలి
- పిల్లలు తీసుకున్న ఆహారాన్ని.. నులి పురుగులు అందకుండా చేస్తాయి
- నులి పురుగుల నివారణ దినోత్సవంలో కలెక్టర్



కామారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినికి మాత్ర వేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

స్వచ్ఛత దిశగా అడుగులు



తాడ్వాయి మండలం బ్రహ్మాజివాడిలో నిర్మించిన మరుగుదొడ్లు

- మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి జిల్లాల ముందంజ
- ఇరు జిల్లాలకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు
- రాష్ట్ర స్థాయిలో టాప్-10లో నిలిచిన కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలు
- 6వ స్థానంలో నిజామాబాద్.. 7వ స్థానంలో కామారెడ్డి
- జాతీయ స్థాయిలో 220, 227 స్థానాలు దక్కించుకున్న జిల్లాలు
- కామారెడ్డిలో 112 గ్రామాల్లో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి

8



కామారెడ్డిలో..



సరంపల్లిలో..

కామారెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో ఇరు జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ప్రకటించింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి జిల్లాలు ముందంజలో ఉన్నట్లు కేంద్రం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. జాతీయ స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ ఇరు జిల్లాలకు ర్యాంకులు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో ఇరు జిల్లాలు టాప్ 10లో నిలిచాయి.



- నిజామాబాద్ జిల్లా మోతె గ్రామ మట్టి తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది
- ఎస్సారెస్పీకి పూర్వ వైభవం తెచ్చేందుకే పునరుజ్జీవ పథకం చేపట్టాం : సీఎం కేసీఆర్

సస్యశ్యామలం చేస్తా..

7లో..

పల్లెల్లో పారదర్శక పాలన

ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ-పంచాయతీ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. గ్రామ పంచాయతీల్లో ఉన్న వివరాలను సేకరించేందుకు అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నారు.

- ప్రజల చేరువలో సుపరిపాలన
- ఈ-పంచాయతీ వ్యవస్థ ఇక పకడ్బందీగా అమలు
- ఆన్‌లైన్ సేవలు అందించే దిశగా కార్యాచరణ ప్రణాళిక ఖరారు
- పల్లె వివరాలన్నీ ఇక ఆన్‌లైన్‌లో..

8

నేడు అమరవీరుల స్ఫూర్తి యాత్ర

3

- జిల్లాలో నాలుగో విడత అమరవీరుల స్ఫూర్తి యాత్ర ప్రారంభం
- ఉదయం 9.30 గంటలకు సౌత్ క్యాంపస్ మీదుగా కామారెడ్డిలోకి..
- టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం రాక
- కామారెడ్డి టీజేఏసీ నాయకుల వెల్లడి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

దేవాలయాల అభివృద్ధికి నిర్ధిష్ట ప్రణాళికతో ప్రత్యేక కృషి

టి సోమయ్య, దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్



దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాలతో పాటు సర్వశ్రేయోనిధి కింద దేవాలయాల అభివృద్ధికి నిర్ధిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పలు దేవాలయాల అభివృద్ధి కోసం నిధుల ప్రతిపాదనను పంపించాం. నిధులు మంజూరు కాగానే ఆలయాలను అభివృద్ధి చేస్తామని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ టి సోమయ్య 'ఆంధ్రజ్యోతి' కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : ఉభయ జిల్లాల్లో దేవాదాయశాఖ పరిధిలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 1356 దేవాలయాలు దేవాదాయశాఖ పరిధిలో ఉన్నాయి. అందులో 11దేవాలయాలు 6బీ, దేవాలయాలు కాగా, మిగతావి 6సీ పరిధిలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: 6-ఎ దేవాలయాలుగా ఏవైనా ప్రతిపాదనలు పంపారా?

సహాయ కమిషనర్: జిల్లాలో 6ఏ దేవాలయాలు ప్రస్తుతానికి లేవు. రూ.25 లక్షలకు పై ఆదాయం ఉన్న ఆలయాలను 6-ఏ దేవాలయాలుగా పరిగణిస్తారు. మూడు సంవత్సరాల వార్షిక ఆదాయం రూ.25లక్షల పైన ఉంటే ఆ దేవాలయాలను 6ఏ దేవాలయాలుగా దేవాదాయశాఖ గుర్తిస్తుంది. జిల్లా నుంచి 5 దేవాలయాలను 6ఏ దేవాలయాలుగా గుర్తించాలని ప్రతిపాదనలు పంపాం. నీలకంఠేశ్వర ఆలయం, భిక్కనూర్ సిద్ధిరామేశ్వర ఆలయం మాధవనగర్ సాయిబాబా దేవాలయం, కాళభైరవ స్వామి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : దూపదీప నైవేద్యం కింద ఎన్ని దేవాలయాలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: దూపదీప నైవేద్యం కింద ఉభయ జిల్లాలో 221 దేవాలయాలు ఉన్నాయి. రాష్ట్ర దేవాదాయశాఖ తదుపరి ఉత్తర్వులు వచ్చిన వరకు కొత్త దేవాలయాల్లో దూపదీప నైవేద్యం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి :ఏ దేవాలయాలు దూపదీప నైవేద్యం కిందికి వస్తాయి?

సహాయ కమిషనర్: పురాతనమైనటువంటి దేవాలయాలకు దూపదీప నైవేద్యం వర్తిస్తుంది. దేవాలయాలకు ఆదాయం తక్కువగా దేవాలయం పేరిట ఎలాంటి భూమి లేకుండా ఉన్న వాటికి దూపదీప నైవేద్యం వర్తిస్తుంది. నగరం, మున్సిపాలిటీ పరిధిలో దేవాలయాలకు దూపదీప నైవేద్యం వర్తించదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు మాత్రమే వర్తిస్తుంది.

ఆంధ్రజ్యోతి : చారిత్రాత్మక దేవాలయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

సహాయ కమిషనర్:నిజామాబాద్‌లో చారిత్రాత్మక దేవాలయాల్లో ఖిల్లా రఘునాథ రామాలయం, డిచ్‌పల్లి రఘునాథ దేవాలయాలున్నాయి. నిజామాబాద్ జిల్లాకేంద్రంలో చారిత్రాత్మక రఘునాథ ఆలయం భూములు దేవాదాయశాఖ పరిధిలోకి రాగానే పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి కొంత నిధులు మంజురయ్యాయి. వాటితో ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: పాలక మండలి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారా?

సహాయ కమిషనర్: దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల పాలక మండలి పదవీ కాలం ముగిసిన వాటికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. గత నెలలో ప్రభుత్వం పలు పాలకమండలిల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జానకంపేట్, బోధన్ పాలక మండలిలు ప్రమాణస్వీకారం జరిగాయి.

ఆంధ్రజ్యోతి : దేవాదాయ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: దేవాదాయశాఖ పరిధిలో సిబ్బంది కొరత ఉంది. ప్రభుత్వానికి ఖాళీల వివరాలను తెలియజేశాం. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆలయాల అభివృద్ధికి, సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఆలయాల్లో ఆర్జిత సేవలు ఎలా జరుగుతున్నాయి ?

సహాయ కమిషనర్: భక్తులకు అనుగుణంగా దేవాలయాల్లో అర్జిత సేవలను అందిస్తున్నాం. భక్తులు వాటిని చెల్లించుకోవడానికి వీలుగా ఆర్జిత సేవలను ఏర్పాటు చేస్తాం. ఆలయాల్లో ప్రయోగాత్మకంగా మాస కల్యాణాలను నిర్వహిస్తున్నాం.

-నిజామాబాద్ కల్చరల్

నివాస భవనాలలోనే గురుకులాలు!

● అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులు
● ఇరుకైన గదులు, రేకుల షెడ్లలో కొనసాగుతున్న జిల్లాలోని ఎస్టీ గురుకుల పాఠశాలలు

ఎల్లారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలల పరిస్థితి పూర్తిగా గందరగోళంగా మారింది. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 52 ఎస్టీ గురుకుల పాఠశాలలను గత విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించింది. ఇందులో భాగంగానే జిల్లాలో 03 ఎస్టీ గురుకులాలను ప్రారంభించింది. గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి. నివాస భవనాలలో హడావుడిగా వీటిని ఏర్పాటు చేయడంతో ఇరుకైన గదులు, రేకుల షెడ్లు, భవనాల ఆరుబయట ఎండలో చదువులు కొన సాగు తుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వీటి ఏర్పాటుపై సర్వత్రా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గురుకులాల ఏర్పాటులో కనీసం భవనాల ఎంపిక ఎలాంటి నిబంధనలను పరిగణలోకి తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి దర్పణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు కొన్ని గురుకులాలో పూర్తి స్థాయిలో బోధన సిబ్బంది లేకపోవడంతో పాటు ఆధునిక విద్యను సమకూర్చే కంప్యూటర్లను సమకూర్చకపోవడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరగా గురుకులను నివాస భవనాల నుంచి సొంత భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేసి వాటిల్లోకి తరలించాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.



ఎల్లారెడ్డిలో నివాస భవనం బయటే తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

ఉభయ జిల్లాలో 5 ఎస్టీ గురుకులాలు..

ప్రభుత్వం గత విద్యాసంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 52 ఎస్టీ గురుకులాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే ఉభయ జిల్లాకు 5 గురుకులాలు మంజూరు చేసింది. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రానికి బాలికల గురుకుల పాఠశాల మంజూరు కాగా అది ఎల్లారెడ్డి శివారులోని బీసీ కాలనీ వద్ద ఓ నివాస భవనంలో అద్దెకు కొనసాగుతోంది. గత సంవత్సరం 120 మందితో ప్రారంభమైంది. ఈ విద్యాసంవత్సరంలో 207 సీట్లు విద్యార్థినులకు కేటాయించడంతో ఇరకుగా ఉన్న నివాసపు భవనంలో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత భవన నిర్మాణ పనులు ప్రారంభమైనా ఈ విద్యాసంవత్సరానికి అందుబాటులోకి వస్తుందో లేదో చూడాలి. ఇదే డివిజన్‌లోని నాగిరెడ్డిపేట మండలానికి మంజూరైన బాలున ఎస్టీ గురుకుల పాఠశాల కస్తూర్బా పాత భవనంలో కొనసాగుతోంది. సొంత భవనం కోసం స్థలాన్ని కేటాయించినప్పటికీ ఆ స్థలం తమదంటూ కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో భవన నిర్మాణం ప్రారంభం కాలేదు. ఇక బాన్సువాడ డివిజన్‌కు మంజూరైన బాలుర ఎస్టీ గురుకుల పాఠశాల సైతం బంజార భవనంలో కొనసాగుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ మంత్రి చేతులమీదుగా భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. మిగతా రెండు నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయికి, మరొకటి సిరికొండ మండలం చీమన్‌పల్లికి మంజూరయ్యింది.




ఎల్లారెడ్డిలోని ఎస్టీ గురుకుల పాఠశాల ఇలా..

వసతుల లేమితో విద్యార్థుల అవస్థలు..

గత ఏడాది ప్రారంభించిన గురుకులాల్లో సరైన వసతులు అందుబాలులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇరుకైన గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటునే తమ చదువులు కొనసాగిస్తున్నారు. నివాస భవనాలు కావడం వందల సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో సరిపడ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుని తమ కష్టాలను తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

నేడు సంకష్టహార చతుర్థి

నిజామాబాద్ కల్చరల్: ఓం ఏకదంతాయ విద్మహేః వక్రతుండాయే ధీమహే అంటూ ఓ గణాధిపతి మా కష్టాలను తొలగించి అండగ నిలిచి ప్రతీ పనిలో విజయాన్ని అందించూ అని విఘ్నేశ్వరుడి చవితి రోజున సంకష్ట పూజలను నిర్వహిస్తారు. ఉభయ జిల్లాల్లోని గణపతి దేవాలయాల్లో శుక్రవారం సంకటాలను హరించే సంకష్టహర చతుర్థి పూజలు జరగనున్నాయి. గణపతికి ఇష్టమైన కృష్ణపక్ష చవితిని సంకష్టహర చవితి అని పిలుస్తారు. గణపతికి ప్రీతికరమైన సంకష్ట చవితిగా భక్తులు ఈ రోజున వినాయకుడిని కొలుస్తారు. చైత్రమాసం తొలి సంకట చవితి కావడంతో భక్తులు వినాయకుడికి విశేష పూజలు జరుపనున్నారు. సంకష్టహర చవితి రోజున రాత్రి 9.35 నిమిషాలకు ఉపవాసదీక్షను పాటించి చంద్రదర్శనంతో ఉపవాసదీక్షను విరమిస్తారు. గణపతి ఆలయాల్లో గణపతికి ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు జరుపుతారు. గణపతికి ప్రతీకరమైన మందార పువ్వులు, గరికతో భక్తులు పూజలు నిర్వహిస్తారు. సంకష్టహర చవితివ్రత నియమాన్ని పాటించే భక్తులకు, గణపతి వారి కష్టాలను తొలగిస్తాడని నమ్మకం. గణపతి దేవాలయాల్లో ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, గణపతి హోమాలు, గరిక పూజ, మోదకపూజ జరుగుతాయి. గ్రాహచార రీత్యా గ్రహదోషాలు ఉన్నవారు వ్రత నియమాన్ని పాటించి, పూజలు చేసిన గ్రహ దోషాలు తొలిగిపోతాయని వేద పండితులు పేర్కోన్నారు.



గణాలకు అధిపతి అయిన గణపతికి పూజలు నిర్వహిస్తే సకల శుభాలు కలుగుతాయని, సంకష్ట చతుర్థి వ్రతంతో కష్టాలు తొలిగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.

గృహాల్లో ప్రత్యేక పూజలు..

సంకష్టచవితి రోజు భక్తులు గృహాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున ఉదయాన్నే గణనాథుడికి పూజలు నిర్వహిస్తారు.

ఆధ్యాత్మికం

శ్రీ మహావిష్ణువు పాముపైనే ఎందుకు శయనిస్తాడు?

బాన్సువాడ టౌన్: శ్రీ మహావిష్ణువు శంఖచక్ర గధాధారుడై అనంతుడిపై శయనిస్తాడు. అసలు ఎందుకు అనంతుడిపై శయనిస్తాడంటే ప్రపంచం పాప సముద్రంలో మునిగిపోతే పునరుద్ధరించడానికి మహావిష్ణువు తరలివస్తాడని పురాణాలు చెబుతున్నాయి. శేషనాగు అంటే అనంతానికి సూచిక. అనంతం అంటే అంతులేనిది. ధరిత్రిపై పాపం పెరిగిన ప్రతీ సారి శ్రీ మహావిష్ణువు అవతరిస్తునే ఉన్నాడని, హిందూ ధర్మం ప్రకారం శేష నాగు శ్రీ మహావిష్ణువుకు చెందిన ఒక శక్తి అని అందుకే విష్ణుమూర్తి తనకు చెందిన శక్తిపైనే శయనిస్తాడని పండితులు తెలుపుతున్నారు.

లీడర్ వాయిస్

వేతన సవరణ మూడో విడత బకాయిలు విడుదల చేయాలి

బాన్సువాడ: ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుంచి అనేక లాభాలు రావాల్సి ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యంతో కార్మికులు చాలా నష్టపోతున్నారు. కార్మికులకు రావాల్సిన వేతన సవరణ మూడో విడత బకాయిలు ఇప్పటికీ చెల్లించ లేదు. పెండింగ్‌లో ఉన్న 4 సంవత్సరాల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. నాలుగు నెలల డీఏ, బకాయిలు చెల్లించలేదు. సకల జనుల సమ్మె కాలానికి ఆన్ డ్యూటీగా పరిగణించాలి. కాంట్రాక్టు రెగ్యులైజేషన్ మార్చాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. అద్దె బస్సులను రద్దు చేయాలి.



- డి. సంజీవ్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ కార్యదర్శి

బియ్యం వచ్చాయి.. మధ్యాహ్న భోజనం పెట్టారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



గురువారం ఇంటి నుంచి తెచ్చిన భోజనం తింటున్న విద్యార్థులు

మద్నూర్ : మండలంలోని మేనూర్ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బియ్యం రావడంతో విద్యార్థులకు గురువారం మధ్యాహ్నం భోజనం పెట్టారు. "రెండు రోజులుగా పస్తులుంటున్న విద్యార్థులు" అనే కథనం ఆంధ్రజ్యోతిమినీలో గురువారం రావడంతో జిల్లా యంత్రాంగం కదిలింది. కలెక్టర్, డీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఆయన మద్నూర్ ఇన్‌చార్జీ ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధులు నిర్వహిస్తే నిర్వహించు లేదంటే వెళ్లి పో అని తీవ్ర స్వరంతో మందలించడం జరిగింది. ఏది ఏమైనా బిచ్కుంద ఎమ్మెల్లెస్ పాయింట్ నుంచి 6.50క్వింటాళ్ల బియ్యం మోడల్ పాఠశాలకు రావడంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేసి పెట్టారు. మేనూర్ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో జులై 31కి బియ్యం అయిపోవడ జరిగింది. అంతకు ముందు జులై 28 న ప్రిన్సిపాల్ సతీష్ ఏంఈవో కార్యలయానికి బియ్యం సరిపోవని నివేదిక అందజేశారు. ఆయన ఇచ్చిన లెటర్ అధికారులు వరకు చేరకపోవడంతో విద్యార్థులు రెండు రోజులు పస్తులుండాల్సి పరిస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారింది.. రెండు రోజులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక పోవడంతో మూడవ రోజు గురువారం విద్యార్థులు తమ ఇంటి నుంచి టిఫిన్ తీసుకుని వచ్చారు.గురువారం వండిన అన్నం వృధాగా అయింది. అధికారులకు సైతం బియ్యం వస్తున్నట్లు తెలియకపోవడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇంటినుంచి తీసుకురావాలని చెప్పినట్లు తెలిసింది. మండలంలోని పాఠశాలల్లో బియ్యానికి సంబందించిన వివరాలు ప్రతీ నెల 25 లోపు ఎంఈవో కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. ఆ మేరకు ఆయా పాఠశాల్లో కావాల్సిన బియ్యం పాఠశాలలకు అందుతుంది. ఇప్పటికైనా అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు విద్యార్థులకు పస్తులుంచకుండా సమన్వయంతో భోజనంలో ఇబ్బందులు జరగకుండా చూడాలి.

నేడు జిల్లాలో అమరవీరుల స్ఫూర్తి యాత్ర ప్రారంభం

- టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం రాక
- బస్వాపూర్ నుంచి యాత్ర ప్రారంభం,
- జిల్లా కేంద్రంలో ర్యాలీ, బహిరంగ సభ: టీ జేఏసీ నాయకుల వెల్లడి



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ జగన్నాథం

కామారెడ్డిటౌన్: తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో తెలంగాణ జిల్లాల్లో నిర్వహిస్తున్న నాల్గో విడత అమరవీరుల స్ఫూర్తి యాత్ర నేడు జిల్లాలో ప్రారంభం అవుతుందని కామారెడ్డి టీ జేఏసీ చైర్మన్ జగన్నాథం తెలిపారు. గురువారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 9:30కి బస్వాపూర్ నుంచి ఈ యాత్ర ప్రారంభం అవుతుందని, భిక్కనూరు సౌత్ క్యాంపస్ మీదుగా కామారెడ్డికి చేరుకుంటుందని తెలిపారు.జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డు నుంచి ర్యాలీ మొదలై కొత్త బస్టాండ్, అశోక్‌నగర్ కాలనీ, పాత బస్టాండ్, సిరిసిల్లారోడ్, మాయాబజార్, సుభాష్‌రోడ్ మీదుగా జేఏసీ చౌరస్తా నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఆఫీస్ ముందు బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ యాత్రకు, సభకు అన్ని వర్గాల ప్రజలు, తెలంగాణవాదులు, ప్రజా, విద్యార్థి, వ్యాపార, అన్ని సంఘాల వారు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా అమరుల ఆశయాలు నెరవేర్చలేరని, రైతు ఆత్మహత్యలు ఆగడం లేదని, అనేక సమస్యలతో ఉన్న తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. మధ్యాహ్నం కామారెడ్డి నుంచి తాడ్వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, బాన్సువాడ వరకు ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. బాన్సువాడలో సాయంత్రం ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర జిల్లాలో పర్యటించి 12వ తేదీన నిజామాబాద్‌లో ప్రవేశమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టీజేఏసి కన్వినర్ క్యాతం సిద్దిరాములు, ఓయూ జేఏసీ నేత నిజ్జన రమేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కన్వీనర్ నరేష్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానుప్రసాద్, టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి రజనీకాంత్ తదితరులున్నారు.

రైతులు పత్తి పంట దిగుబడులను పెంచుకోవాలి

- జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య



పత్తి పంటలో పురుగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య

తాడ్వాయి: రైతులు పత్తి పంట దిగుబడులను పెంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య తెలిపారు.మండలంలోని క్రిష్ణాజివాడి గ్రామంలో ఆయన రైతులతో కలిసి పత్తిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో గులాబి రంగు ఉధృతికి గుర్తించడం జరిగిందన్నారు. పత్తిపంటకు కొత్తగా గులాబి రంగు పురుగు ఆశిస్తుందని దీని నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. పత్తి, గూడ కోత దశల్లో గాలిలో తేమ శాతం అధికంగా ఉన్న సమయంలోనే గులాబి రంగు పురుగు ఆశిస్తుందని ఆయన వివరించారు. దీంతో పత్తి గుడ్డి పత్తిగా మారి పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఇదిముఖ్యంగా పూత దశలో వస్తుందన్నారు. పూత దశలో ఉన్న సమయంలో బియ్యపు గింజ రంగులో ఉండి పత్తి పూతను పూర్తిగా తినేస్తుందని ఆయన వివరించారు. దీంతో పత్తి కాయలు రాకుండా పోయి దిగుబడి తగ్గిపోతుందన్నారు. దీని నివారణకు రైతులు ఒక ఎకరాకు 500ల మి.లీ.ల వేప నూనెను పిచుకారీ చేసుకోవాలని సూచించారు. పత్తిలో తేలు బంక, పిండిల్లి ఆశించడం జరిగిందన్నారు. దీని నివారణకు డయామోతాసింగ్ అనే మందును వంద మి.లీలు, ఫ్రోఫినోపాస్ అనే మందుకు ఎకరాకు 500 మి.లీలు పిచుకారి చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు పత్తిపంటపై ఇంకేమైన సందేహాలు ఉంటే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. వెంటనే వ్యవసాయశాఖ అధికారుల చీడ పీడల నివారణకు చర్యలు తీసుకుంటారని వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీకాంత్, రైతులు భూం రావు, రాంరెడ్డి, గోపాల్‌రావు, నర్సింహరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కామారెడ్డిటౌన్: హైదరాబాద్‌లోని నాగోలులో ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు అన్నివిధాలుగా విద్యార్థులను ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే విద్యార్థిని మృతికి కారణమైన ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్‌నాయక్, రవి, ప్రభాకర్, నందు, శివ, అనిల్, శ్రీధర్, వికాస్ తదితరులున్నారు.

ఓన్ యువర్ కార్ స్కీమ్ కోసం 17న హాజరు కావాలి

- జిల్లా బీసీ సంక్షేమ అధికారి దేవిదాస్

కామారెడ్డి: జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన వారు డ్రైవర్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం కింద ఓన్ యువర్ కార్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 17న ఉదయం 9 గంటలకు ఒర్జినల్ సర్టిఫికేట్లతో కలెక్టరేట్ కార్యాలయంలోని జనహిత సమావేశపు హాల్‌కు హాజరు కావాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి దేవిదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వెనుక బడిన తరగతుల అభ్యర్థులు ఒర్జినల్ సర్టిఫికేట్లు, కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికేట్లు, పాన్ కార్డు డ్రైవింగ్ లైసెన్సు, బ్యాడ్జి నెంబర్‌తో హాజరు కావాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నాగిరెడ్డిపేట: మండలంలోని మాసానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన పడమటి లక్ష్మీ(30) అనుమానాస్పదంగా మృతి ఎస్సై పుల్లేశ్వర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాసానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన పడమటి లక్ష్మికి భర్త శ్రీనివాస్ గతంలోనే మృతి చెందారు. ఈమేకు 7 సంవత్సరాల ఇందు కూతురు ఉంది. కూతురు మండలంలోని అచ్చాయపల్లి గ్రామంలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది. గ్రామంలో ఒంటరిగా ఉన్న ఈ మహిళకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేక పోవడంతో కొంతకాలంగా హైదరాబాద్‌కు వెళ్లి కూలీ చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంది. వారం రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చిన ఈమే ఈ నెల 6న ఆదివారం తన ఇంట్లో తలుపులు పెట్టుకోని నిద్రిస్తున్న చోటే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మృతి చెందడంతో ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో చుట్టు పక్కల వారు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గురువారం సంఘటన స్థలానికి వెళ్లి ఇంట్లో శవాన్ని చూడగా శవం పూర్తిగా కుల్లిపోయి ఉందన్నారు. దీంతో ఎల్లారెడ్డి సీఐ సుధాకర్‌కు, తహసీల్దార్ మంత్రూనాయక్‌కు సమాచారం తెలిపారు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డి సీఐ, స్థానిక తహసీల్దార్‌లు వెళ్లి వివరాలు సేకరించారు.మృతురాలి తల్లిదండ్రుల పిర్యాదు మేరకు శవాన్ని సంఘటన స్థలం వద్దే పోస్టుమార్టం నిర్వహించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రాజెక్టుల సమాచారం

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.10	90.31	9.361	0	300
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,300
వెండి	10 గ్రాములకు	రూ.	410

సినిమా గైడ్ కామారెడ్డి

ప్రియా70 ఎంఎం	..	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	బాహుబలి 2
దర్శన్	..	గౌతమ్‌నంద

మరుగుదొడ్ల వాడకంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గాంధారి: మరుగుదొడ్ల వాడకంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను గురువారం గాంధారి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగాగ్రామాల్లో మరుగుదొడ్ల వాడకం పరిశుభ్రత వాటిపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రతమ, ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయాగౌడ్, ఈసీ హరిబాబు, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు సాహెందర్, జనార్దన్, వెంకటి, సాయిలు, పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఇసుక అక్రమ రవాణా కాకుండా నిఘా



బాబా షరీఫోద్దిన్, తహసీల్దార్, బీబీపేట్

ఆంధ్రజ్యోతి : మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

తహసీల్దార్ : బీబీపేట్ మండలం నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగకుండా నిఘా ఉంచాం. ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అగిపోయింది.

ఆంధ్రజ్యోతి : మండలంలో సాదాబైనామా దరఖాస్తుల విచారణ పూర్తి అయిందా?

తహసీల్దార్ : బీబీపేట మండలంలో సాదాబైనామా దరఖాస్తుల విచరణ వంద శాతం పూర్తయింది.

ఆంధ్రజ్యోతి : మండలంలో మొత్తం ఎన్ని సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి?

తహసీల్దార్ : మండలంలో మొత్తం 1789 సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. అందులో 185 దరఖాస్తులు మాత్రమే ఆమోదమయ్యాయి.

ఆంధ్రజ్యోతి : షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మిలలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

తహసీల్దార్ : షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మిలలో 73 దరఖాస్తులు వచ్చాయి. అందులో కొన్నింటిని ధృవీకరించగా మరికొన్ని విచారణలో ఉన్నాయి. ఇందులో ఇద్దరికి చెక్కులు మంజూరు అయ్యాయి.వాటిని త్వరలోనే వారికి అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో రైతు సమగ్ర సర్వే పూర్తయిందా?

తహసీల్దార్ : మండలంలోని రాంచంద్రపూర్, రాంరెడ్డిపల్లి గ్రామాలలో రైతు సమగ్ర సర్వే వంద శాతం పూర్తయింది. మిగితా గ్రామాలలో 75 శాతం పూర్తయ్యాయి.

లెన్స్ స్టోరీ

కంచె ఏర్పాటు చేయించండి సారూ..



మండల కేంద్రంలోని గ్రంథాలయం దుర్గంధంతో పాఠకులకు నరక ప్రాయంగా మారింది. బస్టాండ్‌లో మూత్ర శాలలు లేకపోవడం వల్ల సమీపంలో గల గ్రంథాలయ పరిసరాల్లో ప్రయాణికులు మూత్ర విసర్జన చేస్తున్నారు.దీంతో దుర్గంధం వేదజల్లుతుంది.గంథాలయం చుట్టూ ముళ్ల కంచె ఎర్పాటు చేయాలని పాఠకులు కోరుతున్నారు.

- దోమకొండ

డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యేనా ?

- దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక మధ్యలో మానేస్తున్న విద్యార్థులు
- స్పందించని పాలకులు

దోమకొండ: పాత తాలుకా కేంద్రమైన దోమకొండలో డిగ్రీ కళాశాల ఎర్పాటు కళగానే మిగిలిపోతోంది.దశాబ్ద కాలంగా డిగ్రీ క ళాశాల ఏర్పాటు చేయాలనేది దోమకొండ వాసుల కోరిక.డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అధికారులకు, పాలకులకు దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేకుండా పోతుంది. డిగ్రీ కళాశాల స్థానికంగా లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ముఖ్యంగా విద్యార్థినులు దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇంటర్‌తోనే చదువు అపివేస్తున్నారు. డిగ్రీ చదువు పరిసర ప్రాంతాల వారికి దూర భారంగా మారింది. దోమకొండలో డిగ్రీ కళాశాల ఎర్పాటు చేయాలని గత ప్రభుత్వ హాయంలో ఎమ్మెల్సీ షబ్బీర్ ఆలీ ఆద్వర్యంలో అప్పటి ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహకు స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు.అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి ఆ ప్రతిపాదనలు పంపించారు. ఆ వినతి పత్రం ఇచ్చిన రెండు నెలలకే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఆ ప్రతిపాధనలు అగిపోయాయి. తర్వాత స్వరాష్ట్రం వచ్చిన సంవత్సారానికి స్థానిక నాయకుల మళ్లి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రయాత్నాలు ప్రారంభించారు. దోమకొండలో డిగ్రీ కళాశాల ఎర్పాటైతే దోమకొండ మండల విద్యార్థులకే గాక బీబీపేట్, భిక్కనూర్, మాచారెడ్డి మండలాల విద్యార్థులకు కూడా అనువుగా ఉంటుంది. ప్రస్తుతం దోమకొండలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు రెండు ఉండగా ప్రతీ సంవత్సరం దాదాపు 500లకు పైగా విద్యార్థులు డిగ్రీ చదువులకు వెళ్తుంటారు.దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు దాదాపు 800 మందికిపైగానే ఉంటారు. స్థానికంగా డిగ్రీ కళాశాల ఉంటే అందులో మొత్తం విద్యార్థుల్లో సగానికిపైగా విద్యార్థులకు ప్రయోజనం చెకురుతుంది. దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక, ఆర్థిక పరిస్థితి బాగాలేక చాలా మంది విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించినా చదువు మధ్యలోనే మానేస్తున్నారు. డిగ్రీ కళాశాల కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే దీక్షలు జరుగుతుండగా,కళాశాల ఏర్పాటు కోసం అఖిలపక్ష నాయకులు పలువురు నాయకులకు, అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు.పాలకులు స్పందించి మండలకేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



దామోదర రాజనర్సింహాకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

ప్రాణహిత, చేవెళ్ల శిలాఫలకానికి క్షీరాభిషేకం



ప్రాణహిత, చేవెళ్ల శిలాఫలకానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి: కామారెడ్డి ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా కామారెడ్డిలోని నిజాంసాగర్ చౌరస్తాలో ప్రాణహిత చేవెళ్ల శిలాఫలకానికి కాంగ్రెస్ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ హాయంలో ప్రారంభించిన ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు పనులు పూర్తిచేయకుండా 22వ ప్యాకేజీ పనులను ఆపి వేసి కొత్తగా కాళేశ్వరం ద్వారా పోచంపాడ్‌కు నీరు ఎత్తిపోతల ద్వారా తీసుకవచ్చి కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందిస్తామని రైతులను ప్రజలను తప్పుదోవ పట్టించడం ముఖ్యమంత్రి మానుకోవాలని సమీపంలోకి వచ్చిన వాటి పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు మంజూరు కోసం కృషి చేసిన షబ్బీర్ అలీకి కృతజ్ఞత పోస్టర్లను కాంగ్రెస్ నాయకులు అవిష్కరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కైలాస్ శ్రీనివాస్‌రావు, కోయల్‌కర్ కన్నయ్య, చింతల శ్రీనివాస్, ముదాం రమేష్ , పిల్లి మల్లేష్, ఉరుదొండ నరేష్ పాల్గొన్నారు.

హాస్టళ్ల సమస్యలపై పీడీఎస్‌యూ జీపుజాతా ప్రారంభం

కామారెడ్డిటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల హాస్టల్స్ విద్యార్థుల సమ్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపడుతున్న జీపుజాతాను గురువారం కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం ముందు జీపుజాతను టీజేఏసీ చైర్మన్ జగన్నాథం, బహుజన వేదిక జిల్లా కన్వీనర్ సిద్దిరాములు, పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కట్ల భూమన్నలు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల హాస్టళ్లను జీపు జాత ద్వారా పరిశీలించి సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పీడీఎస్‌యూ జిల్లా అద్యక్షుడు ఆజాద్ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, విఠల్, నాయకులు కార్తిక్, నరేష్, నిమ్మసురేష్, నరేందర్, ప్రశాంత్, చంద్రశేకర్, రమేష్ తదితరులున్నారు.

నేడు ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

కామారెడ్డిటౌన్: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఎంఎస్ఎస్ జిల్లా ఇన్‌చార్జి అనిల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేశ్వర్ తెలిపారు. గురువారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తక్షణమే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను కల్పించాలన్నారు. బంద్‌కు విద్యా సంస్థలు, ప్రజలు సహకరించాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు రాములు, పెంటయ్య, బాగయ్య, లింగం, వెంకట్రాములు, విజయ్ పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి

మాచారెడ్డి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సెప్టెంబర్17న అధికారికంగా నిర్వహించాలని మండలాధ్యక్షుడు పొన్నాల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారికంగా నిర్వహిస్తామని ప్రగడాలు పలికిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విమోచన దినంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. నిజాం నిరంకుశపాలనలో అరాచకానికి బలైన వారి ఆత్మలు క్షోబించే విధంగా నిజాం సమాది వద్ద లౌకిక వాధిగా పెర్కోన్న నీతి చరిత్ర కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎంఐఎం ఒత్తిడిలకు తలోగ్గి ఓటు బ్యాంకు కోసం అధికారికంగా నిర్వహించడానికి జంకుతున్నారన్నారు. పక్క రాష్ట్రాలైన మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహిస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకోని అమరులైన వారికి ఆత్మశాంతి కలిగేలా విమోచన దినాన్ని ఇప్పటికైనా అధికారికంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్యామలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ మర్రిరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహచారి, నాయకులు హన్మండ్లు, నరేష్ ,లింగం, రాజిరెడ్డి, రఘునాయక్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, బాలయ్య, అంజల్‌రెడ్డి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

'అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి'

మాచారెడ్డి: అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్లా జిల్లా అధికార ప్రతినిధి అబ్బర్ మజాహర్ అన్నారు. మాచారెడ్డి చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడేలా పనిచేయాలని ఉపాధి అవకాశాన్ని ప్రభుత్వం ప్రధానంశంగా తీసుకోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. ఆచార్య కోదండరాం చేపట్టే అమరుల స్ఫూర్తి యాత్ర ఈనెల 11వ తేదీ నుంచి కామారెడ్డి జిల్లా బస్వాపూర్, కామారెడ్డి, లింగంపేట్, ఎల్లారెడ్డి, బాన్సువాడ మండలాల్లో కొనసాగుతుందని అన్నారు. ఈ నెల 12న నిజామాబాద్ జిల్లాలోని బీర్కూర్, కోటగిరి, రుద్రుర్, బోధన్, నవీపేట్, సారంగపూర్, నిజామాబాద్‌లలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి భాను, తెలంగాణ విద్యార్థి ఉద్యోగ వేదిక రాష్ట్ర కార్యదర్శి రంజిత్, గంబీరావుపేట మండలాధ్యక్షుడు దోసలి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో పోస్టర్ల ఆవిష్కరణ

సదాశివనగర్ రూరల్: నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలని విద్యార్థి నాయకులు రజనీకాంత్, భాను తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఎంతో మంది విద్యార్థుల బలిదానాల ద్వారా ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ పాలన దోరల పాలన తలపించే విధంగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడితే లక్ష ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను అదుకుంటామన్నా కేసీఆర్ మాటలు భూటకంగా మారాయన్నారు.

ఎల్లారెడ్డి నూతన ఏడీపీగా ఎన్‌వీ రత్న బాధ్యతల స్వీకరణ



ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి ఏడీపీగా ఎన్‌వీ రత్న గురువారం పట్టణంలోని ఏడీపీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ కమిషనరేట్ నుంచి వచ్చిన రత్న పూర్తి స్థాయి ఏడీపీగా బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం తన పరిధిలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 7 మండలాలు వస్తాయని తెలిపారు. కార్యాలయంలోని రికార్డులు, సిబ్బంది పనితీరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

లింగంపేటలో 25శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి



వెంకటేశం, ఈవోపీఆర్డీ లింగంపేట

ఆంధ్రజ్యోతి : స్వచ్ఛభారత్ వారోత్సవాలు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు నిర్వహిస్తున్నారు?

ఈవోపీఆర్డీ : ఈనెల 9నుంచి 15వరకు వారం రోజుల పాటు గ్రామాల్లో స్వచ్ఛభారత్‌పై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాము. మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నాము

ఆంధ్రజ్యోతి : మండలంలో ఇంటి పన్నుల వసూలు ఎంతవరకు వచ్చింది?

ఈవోపీఆర్డీ : మండలంలో గత సంవత్సరం 5జీపీలో 100శాతం ఇంటి పన్నుల వసూలు చేశాం ఈ ఏడాది ఇప్పటి వరకు 25శాతం పన్నులు వసూలు పూర్తయింది.

ఆంధ్రజ్యోతి : మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని వచ్చాయి?

ఈవోపీఆర్డీ : 16 గ్రామపంచాయతీలకు గాను మొత్తం 98లక్షలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయి?

ఈవోపీఆర్డీ : మండలంలో మొత్తం 5300మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1390నిర్మాణం పూర్తయ్యాయి. 3910నిర్మాణంలో ఉన్నాయి.

- లింగంపేట

నిర్మించి నిరుపయోగం.. ఏళ్లుగా అలంకార ప్రాయం

● ప్రారంభం కాకుండానే శిథిలమవుతున్న వ్యవసాయ భవనం

లింగంపేట : వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉంది. నిర్మించి 8సంవత్సరాలైనా ప్రారంభానికి నోచుకోలేదు. ప్రారంభించక ముందే శిథిలమవుతోంది. చుట్టూ పిచ్చి మొక్కలు అలుముకున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. బస్టాండ్‌కు కి.మీ దూరంలో ఉండడంతో ఈ భవనంలో విధులు నిర్వహించేందుకు అధికారులు జంకుతూ అటువైపు చూడడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండటంతో ప్రజాధనం వృథా అవుతుందని మండల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ విస్తర్ణ అధికారి నివాసం కోసం నిర్మించిన క్వాటర్‌లోనే ఆఫీస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయశాఖ కార్యాలయాన్ని సొంతభవనంలోకి మార్చి భవనాన్ని రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



జర దేఖో!!

నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ శాఖ భవనం

జిల్లాలోని గ్రంథాలయాల్లో రూ.1.12 కోట్ల పన్నుల బకాయి

● జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు

ఎల్లారెడ్డి టౌన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 గ్రంథాలయాల్లో రూ.1.12 కోట్ల పన్నులు పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సురేష్ బాబు తెలిపారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలలో ప్రతీ నెల మెయింటనెన్స్ కింద సుమారుగా 4 లక్షల రూపాయలను వెచ్చించాల్సి వస్తుందన్నారు. గత 11 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో గ్రంథాలయాల పన్నులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ఇక జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం అకాడమిక్ పుస్తకాలు, వార్తా పత్రికలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి 50వేల పుస్తకాలను పంపిణీ చేశారని అన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు బాలకిషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లలకోసమే నులిపురుగు నివారణ మాత్రలు

ఎల్లారెడ్డి టౌన్ : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగు నిర్మూలన మాత్రలు పంపిణీ చేస్తున్నామని మత్తమాల పీహెచ్‌సీ వైద్యురాలు దివ్య అన్నారు. గురువారం నులిపురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు కలిగియున్న పిల్లలు ఆరోగ్య సమస్యలతో బాధపడతారని, రక్తహీనత పోషకాహార లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత, కడుపునొప్పి, వాంతులు, మలంలో రక్తం వంటి ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడతారని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరిగోపాల్ కిషన్, సూపర్‌వైజర్లు వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూర: నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో బాగంగా మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లో, కళాశాలల్లో గురువారం నులి పురుగుల నివారణ మాత్రలను వైద్యసిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సంవత్సరం పిల్లల నుంచి 19సంవత్సరాల కలిగిన 7634మంది చిన్నారులకు, విద్యార్థులకు ఈ మాత్రలను వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో భూపాల్‌రెడ్డి, హెచ్‌ఈవో రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఆయాపాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి: మండలంలోని అన్నారం, మద్దికుంట, రెడ్డిపేట వివిధ గ్రామాల్లోనులి పురుగుల నివారణ మాత్రలు నులి పురుగు దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు మాత్రలు వేశారు. అన్నారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు అంగన్‌వాడి టీచర్ తలారి సుకన్య మందులను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీధర్, శ్రీహరి, ఖైమద్ అలీ, అనిత, కళాశాల ప్రిన్సిపాల్ కాశయ్య, కస్తూర్బా ఎస్‌వో అనిత, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మాచారెడ్డి మండలంలోని భవానీపేట్, మాచారెడ్డి, పాల్వంచ ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం పీహెచ్‌సీ మాచారెడ్డి ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యాధికారి రాజుగౌడ్ ఆదేశాలు మేరకు ఈ మాత్రలను పిల్లలకు వేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్జెపల్లిలో..

సదాశివనగర్ రూరల్: మండలంలోని వజ్జెపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐఎస్ఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నులి పురుగుల దినోత్సవం నిర్వహించి చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ నెల 17న ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ పర్వత్‌రావు, ఏఎన్ఎం రజిత, ఆరోగ్య మిత్ర కృష్ణవర్ధన్, గడీల రమాకాంత్‌రావు, పోన్న దేవేందర్, ప్రధానోపాధ్యాయులు రాజయ్య పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేస్తున్న వైద్యురాలు దివ్య

సీఎం సభకు తరలివెళ్లిన టీఆర్ఎస్ నేతలు

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రం నుండి గురువారం శ్రీరాంసాగర్ పోచంపాడ్ వద్ద జరిగిన బహిరంగసభకు స్థానిక టీఆర్ఎస్ నేతలు ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు. మండలంలోని 18 గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, టీఆర్ఎస్వీ నేతలు తరలివెళ్లారు. సీఎం సభకు తరలివెళ్లిన వారిలో ఎంపీపీ నక్క గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి వెంకట్రామారెడ్డి, జడ్పీటీసీ సామెల్, మండల పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



లింగంపేట నుంచి సీఎం సభకు తరలుతున్న టీఆర్ఎస్ నేతలు

లింగంపేట నుంచి..

లింగంపేట : మండల కేంద్రంతో పాటు మండలంలోని మెంగారం, బోనాల్, భవానీపేట, శెట్పల్లిసంగారెడ్డి, పొల్కంపేట,శెట్పల్లి, మోతె, సురాయిపల్లి, లింగంపల్లి గ్రామాల టీఆర్ఎస్ నాయకులు గురువారం పోచంపాడ్‌లో జరిగే సిఎం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లారు.మండలం నుంచి మొత్తం 20బస్సులు, 20 డీసీఎంలు, 15కార్లు పోచంపాడ్‌కు వెళ్లడానికి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లమయ్య, ఎంపీటీసీ ఏదుల్, సర్పంచ్ సూరి, నాయకులు మోహీద్, నాగులూరి సాయిలు, మాకం రాములు, ముదాం సాయిలు, డిష్ అశోక్, నారాయణ తరలివెళ్లారు.

గాంధారి నుంచి..

గాంధారి: మండలంలోని టీఆర్ఎస్ నాయకులు పోచంపాడ్‌లో నిర్వహించే కేసీఆర్ సభకు భారీగా తరలివెళ్లారు. టీఆర్ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక వాహనాలను కేటాయించి ప్రతీ గ్రామంలో వాహనాలతో టీఆర్ఎస్ నాయకులను తరలించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకుంద్‌రావు, శివాజిరావు, శ్రీకాంత్‌రెడ్డి, శింగెసాని శ్రీనివాస్, అంజద్‌ఖాన్ కార్యకర్తలు తరలివెళ్లారు.

నాగిరెడ్డిపేట నుంచి..

నాగిరెడ్డిపేట: గురువారం నాడు పోచంపాడ్‌లో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు నాగిరెడ్డిపేట మండలం నుంచి తెరాస పార్టీ నేతలు భారీగా తరలివెళ్లారు. వివిధ వాహనాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు సుమారు 2వేల మంది వరకు తరలివెళ్లారు. వీరిలో జడ్పీటీసీ కాశీనారాయణ, మండలటీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి తరులున్నారు.

ఘనంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి టౌన్ :టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ నేతలు గురువారం డివిజన్ కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు కేకును కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేసి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పరంధాములు, నాయకులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవ్వు ▶ ....
3. రువుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

ఎస్సారెస్పీనే తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది

❖ కాళేశ్వరం నీళ్ల ద్వారా నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేస్తా: పోచంపాడ్ పునరుజ్జీవ సభలో సీఎం కేసీఆర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఎస్సారెస్పీనే తెలంగాణ ఉద్యమానికి ఊతం ఇచ్చింది. ప్రాజెక్టు దుస్థితి చూసే ఉద్యమం చేపట్టాను. నిజామాబాద్ జిల్లాలోని మోతె గ్రామమే నా ఉద్యమానికి మద్దతు ఇచ్చింది. తెలంగాణ సాధించే సహకారాన్ని అందించింది. నెహ్రూ హయాంలో మొదలై ఇందిరాగాంధీ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 54 ఏళ్లు అయినా స్టేజ్1కు పూర్తిస్థాయిలో నీళ్లు అందించడం లేదు. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ఎస్సారెస్పీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకాన్ని చేపట్టానని సీఎం కేసీఆర్ అన్నారు. కాళేశ్వరం నీళ్లతో నిజామాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలైన నిర్మల్, కామారెడ్డి, మంచిర్యాల్, జగిత్యాలతో పాటు ఇతర జిల్లాలను సశ్యశామలం చే స్తామన్నారు. ఉద్యమానికి ఊతమిచ్చిన నిజామాబాద్ జిల్లాను మర్చిపోలేనన్నారు. ఆనాడు ఎస్సారెస్పీపై చర్చించిన విధంగానే భగవంతుడు తనకు సహకరించాడని సీఎం అన్నారు. ఉద్యమం చేపట్టడంతో రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసుకున్నానన్నారు. భగవంతుని కృప వల్లనే ఈ పథకానికి శంకుస్థాపన చేశానన్నారు. వచ్చే జూలై నాటికి పథకం పనులు పూర్తిచేయడంతో పాటు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తానన్నారు. రాష్ట్రం సశ్యశామలం అయ్యే విధంగా ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామన్నారు. తెలంగాణను పట్టించుకోని నేతలే ఈ రోజూ ప్రాజెక్టులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రభుత్వం చేస్తున్న పనులకు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని సీఎం రైతులకు పిలుపునిచ్చారు. మీరు మౌనంగా ఉండకుండా ప్రాజెక్టులు అయ్యేవిధంగా సహకరించాలని కోరారు. రైతాంగం కోసమే ఈ ప్రాజెక్టులన్నీ చేపట్టామని తెలిపారు. రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించడంతో పాటు అన్ని రకాల కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న నూతన రాష్ట్రానికి చేయూత నివ్వాలన్నారు. ఆంధ్ర పాలనలో ప్రాజెక్టులను పట్టించుకోకపోవడం వల్లనే తెలంగాణకు ఈ పరిస్థితి ఎదురైందని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా మద్దతును పదేపదే సీఎం గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో సహకరించిన విధంగానే రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని నిజామాబాద్ జిల్లా ప్రజలను సీఎం కోరారు.

సభ సక్సెస్..

ఎస్సారెస్పీ వద్ద నిర్వహించిన సభ విజయవంతంతో టీఆర్ఎస్ నేతలు జోష్‌లో ఉన్నారు. వర్షంతో పాటు ప్రజలు వస్తారో లేదోనని ఆందోళనలో ఉన్నవారికి ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలిరావడంతో పార్టీ నేతల్లో ఉల్లాసం కనిపించింది. సభ విజయవంతం కోసం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు కృషి చేశారు. వారి నియోజకవర్గ పరిధి నుంచి భారీగా ఆర్టీసీ, ఇతర వాహనాల ద్వారా రైతులు, మహిళలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. మండలాల వారీగా సమావేశానికి ఎక్కువ మంది రావడంతో నేతలు ఊపిరి పీల్చుకున్నారు. సీఎం సైతం రైతులను చూస్తూ జోష్‌గా మాట్లాడడంతో జిల్లా నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం సభ వల్ల జిల్లాలోని నేతలతో పాటు కార్యకర్తలు మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడిందని వారు తెలిపారు. ఈ రెండు జిల్లాలతో పాటు నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల్, ఆసీఫాబాద్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, సిరిసిల్లా జిల్లాల నుంచి భారీగా జనం ఈ సభకు వచ్చారు.

ఎస్సారెస్పీకి జనకళ..

సీఎం సభకు తరలివచ్చిన వేలాది మంది ఎస్సారెస్పీ పైకి వెళ్లారు. ప్రాజెక్టును చూశారు. ఒకేసారి వేలాది మంది ప్రాజెక్టుపైకి వెళ్లడంతో జనకల కనిపించింది. సభ ముగిసిన సాయంత్రం 6గంటల వరకు ఎక్కువ మంది ప్రాజెక్టు పైనే ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ప్రాజెక్టును చూసి వెళ్లారు.

ఊపిరిపీల్చుకున్న అధికారులు..

సీఎం నిజామాబాద్ జిల్లా పర్యటన సజావుగా జరగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. సభ కోసం సీఎం వారం రోజులే సమయం ఇవ్వడంతో యంత్రాంగం ఉరుకుల పరుగులతో ఏర్పాట్లను చేసింది. పైలాన్ నిర్మాణంతో పాటు సభ వద్ద ఏర్పాట్లను చేశారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో పాటు జిల్లా అధికారులను అక్కడ మొహరించి పనులయ్యే విధంగా చూశారు. నిజామాబాద్ కలెక్టర్ డాక్టర్ యోగితారాణా, జేసీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ ఏర్పాటు పనులను చేశారు.

భారీ భద్రత..

సీఎం పర్యటన సందర్భంగా రెండు రోజుల పాటు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద వందలాది మంది పోలీసులను వినియోగించారు. పోచంపాడ్ గెస్ట్‌హౌస్ చుట్టూ మూడంచల భద్రతను ఏర్పాటు చేశారు. సీఎం వద్దకు ప్రధానమైన ప్రజాప్రతినిధులే తప్ప ఎవరినీ అనుమతించలేదు. చివరకు మీడియాను కూడా గెస్ట్‌హౌస్ పరిసర ప్రాంతాల్లోకి వెళ్లనివ్వలేదు. సీఎం నిజామాబాద్ జిల్లా రాక సందర్భంగా కూడా గెస్ట్‌హౌస్‌లో ఫోటోలు తీసే అవకాశం కూడా కల్పించలేదు. హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర, నిజామాబాద్ రేంజ్ డీఐజీ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ ఆధ్వర్యంలో ఈ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఎం సభ బందోబస్తు బాగానే చేసిన ఒకేసారి జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సీఎం సభకు బందోబస్తుకు వచ్చిన పోలీసులు వెళ్లిపోగా జిల్లా పోలీసులు మాత్రమే రాత్రి 10గంటల వరకు ఉండి ట్రాఫిక్‌ను నియంత్రించారు. వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూశారు. సీఎం సభ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు భారీ నిఘాను ఏర్పాటు చేశారు. చివరకు సభలో కూడా విద్యార్థులు, వివిధ సమస్యలపై విన్నవించుకునేందుకు వచ్చిన వారిని కూడా వదలిపెట్టలేదు. అందరినీ తనిఖీ చేసి పంపించారు. కొంతమంది దగ్గర కరపత్రాలు, పోస్టర్లు ఉన్నా వాటిని తీసుకొని వారిని సభకు రాకుండా బయటకి పంపించారు.

సీఎం సభపై టీఆర్ఎస్ నేతల చర్చ..

సీఎం సభకు మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జెడ్పీచైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లతో పాటు భారీగా ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తరలి వచ్చారు. సీఎం సభ సందర్భంగా వేలాది మంది వచ్చినా సమయానికి అందరూ చేరుకోకపోవడంపై పార్టీ నేతలు చర్చించుకున్నారు. ముందస్తుగానే సభకు అందరూ చేరుకునే విధంగా చూస్తే లక్షలాది మంది సభకు హాజరై ఉండేవారని కొంతమంది నేతలు తెలిపారు. దూర ప్రాంత జిల్లాలతో పాటు దగ్గర ఉన్న జిల్లాల వారు కూడా కొంత ఆలస్యంగా రావడం వల్ల ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఎదురైనట్లు వారు భావిస్తున్నారు. సభకు మరోక రోడ్డును వేస్తే ట్రాఫిక్ సమస్య తగ్గేదని ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడ్డారు. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నట్లు వారు తెలిపారు. జిల్లా నేతలు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్త, షకీల్, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, గంపగోవర్ధన్, హన్మంత్‌షిందే, ఏనుగు రవీందర్‌రెడ్డిలు జనాన్ని తరలించడంలో ముందున్నారు. బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి వారం రోజుల పాటు అన్ని తానై వ్యవహరించి సభ విజయవంతమయ్యే విధంగా చూశారు. సీఎం సైతం ఆయనను మెచ్చుకోవడంతో బాల్కొండ నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపించింది.



వేదిక పై నుంచి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

ముఖ్యమంత్రి సభకు భారీగా తరలివచ్చిన జనం

- కిక్కిరిసిపోయిన పోచంపాడ్.. రోడ్లన్నీ జామ్
- ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన హోంమంత్రి నాయిని

ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి రైతులు, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. బహిరంగ సభకు పెద్దఎత్తున జనాన్ని తరలించడానికి టీఆర్ఎస్ నాయకులు సన్నాహాలు చేశారు. టీఆర్ఎస్ నాయకుల అంచనాకు మించి రైతులు తరలివచ్చారు. దూరప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వచ్చారు. ఉదయం 10 గంటల నుంచే ప్రజల రాక ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు సభాస్థలి పూర్తిగా నిండిపోయింది. ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత కూడా జనాలు వస్తూనే ఉన్నారు. టెంట్లు వేయనందున చెట్లకింద కూర్చున్నారు. సభ ప్రారంభాం కావడంతో ఒక్కసారిగా తరలివచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భారీగా వచ్చారు. ఎక్కువ బస్సులలోనే వచ్చారు. ముఖ్యమంత్రి సభ ముగిసిన తర్వాత ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పోచంపాడ్ నుంచి ముప్కాల్ బైపాస్ వరకు సుమారు 10 కిలో మీటర్లు, నిర్మల్ జిల్లా వైపు సుమారు 10 కిలో మీటర్లు వాహనాలు నిలిచిపోయాయి. సభాస్థలి నుంచి జాతీయ రహదారి వరకు రావడానికే సుమారు రెండు గంటల సమయం పట్టింది. జాతీయ రహదారి మీద కూడా గంటల కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. యూటర్న్‌ల వద్ద మరీ ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది.



ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న రాష్ట్ర హోంమంత్రి నాయిని

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రాష్ట్ర హోంమంత్రి ప్రయత్నం..

సభకు అంచనాలను మించి జనం రావడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసులతో కాలేదు. దీంతో హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన మంత్రి వాహనం దిగి కొద్దిసేపు రోడ్డుమీద నిలుచుని వాహనదారులకు సూచనలు చేశారు.



రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవడంతో వెనుదిరుగుతున్న మంత్రి కేటీఆర్

సభాస్థలికి రాకుండానే వెనుదిరిగిన మంత్రి కేటీఆర్..

ట్రాఫిక్ సమస్య వల్ల రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సభాస్థలికి రాకుండానే వెనుదిరాగారు. ట్రాఫిక్‌తో సభాస్థలికి చేరుకోలేకపోయారు. ఆయన పోచంపాడ్ చౌరస్తా వరకు వచ్చే సరికే ముఖ్యమంత్రి ప్రసంగం కొనసాగుతోంది. దీంతో ఆయన చౌరస్తా నుంచి వెనుదిరిగిపోయారు. దూరప్రాంతాల నుంచి వచ్చినవారు సైతం సభాస్థలికి రాకుండానే వెనుదిరిగారు. ఆర్మూర్ నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు వెనక్కి తిరిగిపోయాయి. మరికొన్ని వాహనాలు లోపలికి వెళ్లడానికి అవకాశం దొరకలేదు.

ఊపిరి పీల్చుకున్న నిర్వాహకులు..

ఎలాంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రి నిజామాబాద్ జిల్లా పర్యటన ఖరారైనప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి స్థానికంగా ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభ విజయవంతానికి తీవ్రంగా కృషి చేశారు. సరైన స్థలం దొరకనందున అతిథిగృహం పక్కన సభాస్థలం ఖారారు చేశారు. అక్కడ అంతా రాగడి నేల ఉంది. కొద్దిపాటి వర్షం పడినా బురదగా మారేది. బుధవారం నిజామాబాద్‌లో భారీ వర్షం కురిసింది. కానీ పోచంపాడ్‌లో వర్షం కురవలేదు. బుధవారం వర్షం కురిసి ఉంటే ఇబ్బందయ్యేది.

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వీపీఆర్..

ముఖ్యమంత్రి సభకు జన సమీకరణ చేసిన ఉత్తర తెలంగాణ జిల్లాల ఎమ్మెల్యేలకు, హాజరైన రైతులు, పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే, వేముల ప్రశాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్వచ్ఛత దిశగా అడుగులు!


కామారెడ్డి జిల్లా సరంపల్లిలో నిర్మించిన మరుగుదొడ్డి

- మరుగుదొడ్ల నిర్మాణంలో ముందంజలో ఉభయ జిల్లాలు
- రాష్ట్ర స్థాయిలో టాప్10లో నిలిచిన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు
- కామారెడ్డిలో 112 గ్రామాల్లో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉభయ జి ల్లాలకు కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ఇచ్చింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ముందంజలో ఉన్నట్లు కేంద్రం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. జాతీయ స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ ఉభయ జిల్లాలకు ర్యాంకులు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు టాప్-10లో నిలిచాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో నిజామాబాద్ జిల్లా 6వ స్థానంలో, కామారెడ్డి జిల్లాకు 7వ స్థానాలు లభించాయి. జాతీయ స్థాయిలో ఉభయ జిల్లాలు వరుసగా 220, 227 స్థానాలను దక్కించుకున్నాయి.

బహిరంగ మలవిసర్జన లేని జిల్లాలుగా నిజామాబాద్,కామారెడ్డి

దేశంలో బహిరంగ మలవిసర్జన నివారణకు స్వచ్ఛ భారత్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతోంది. బహిరంగ మలవిసర్జన లేని జిల్లాలలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. బహిరంగ మలవిసర్జన వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల పాలవతున్నారని గుర్తించిన ప్రభుత్వం ప్రతీ కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించింది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బహిరంగ మలవిసర్జన వల్ల అనార్థాలను ప్రజలకు వివరించారు. దీంతో ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. ఉభయ జిల్లా ప్రజలు వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారు.

రాష్ట్ర స్థాయిలో టాప్-10లో ఉభయ జిల్లాలు

శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో దేశంలోని జిల్లాలు ఏఏ స్థానంలో ఉన్నాయో కేంద్ర ప్రభుత్వం ఓ జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు రాష్ట్ర స్థాయిలో టాప్-10లో నిలిచాయి. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ఇరు జిల్లాలకు ర్యాంకులు లభించాయి. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో ఇరు జిల్లాలకు గుర్తింపు లభించింది. బహిరంగ మల విసర్జన లేని జిల్లాల్లో ఇరు జిల్లాలకు చోటు దక్కింది. రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్ జిల్లా 6వ స్థానంలో నిలువగా జాతీయ స్థాయిలో 220వ స్థానంలో ఉంది. కామారెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో 7వ స్థానంలో ఉండగా, జాతీయ స్థాయిలో 227వ స్థానంలో నిలిచింది.

ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి..

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వందశాతం స్వచ్ఛతను సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని కుటుంబాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు సంకల్పించాయి. ఇందుకై ప్రత్యేక నిధులను కేటాయిస్తూ మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రోత్సాహకం అందిస్తున్నారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.7200లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.4800. మరుగుదొడ్డి లేని కుటుంబాలు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శులు ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్నావారికి రెండు విడుతలుగా రూ.12వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. దీంతో ఉభయ జిల్లాలో చాలా కుంటుంబాలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నాయి.

కామారెడ్డిలో జిల్లాలో నిర్మాణాలు ఇలా..

కామారెడ్డి జిల్లాలోని 112 గ్రామాల్లో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. జిల్లాలో 22 మండలాల్లో 9,74,227మంది జనాభా ఉంది. 1,61,244 ఇండ్లు ఉన్నాయి. జిల్లాలో 1,40,232 మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటి వరకు 68,300 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 54,000 మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో 28వేల వరకు మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వందశాతం ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవడమే కాకుండా వాటిని వాడుకునేలా ప్రోత్సహించడానికి అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవడం ద్వారా స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని చేరుకోవచ్చని ప్రజలకు జిల్లా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రజలకు చెరువలో సుపరిపాలన!

- పకడ్బందీగా ఈ-పంచాయతీ వ్యవస్థ
- పల్లె వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు
- ఆన్‌లైన్ సేవలందించడమే లక్ష్యంగా ఖరారైన కార్యాచరణ

కామారెడ్డి: ప్రజలకు సుపరిపాలన చెరువ చేస్తూ పారదర్శక పాలన అందించాలనే సంకల్పంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ-పంచాయతీ వ్యవస్థను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆన్‌లైన్ సేవలు అందించే లక్ష్యంగా కార్యచరణ ప్రణాళికలను రూపొందించింది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడానికి డిజిటల్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తోంది. ఈ-పంచాయతీల పేరిట సేవలు విస్తృతం చేసేందుకు గ్రామ పంచాయతీ రికార్డులను కంప్యూటర్‌లలో నమోదు చేయించింది. కొత్తగా నిర్మించిన ఇళ్ల కొలతలు తీసుకోని వివరాలను నమోదు చేసే ప్రక్రియ తుది దశకు చేరింది. కానీ పాలకుల నిర్లక్ష్యంతో గతంలో గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసిన కంప్యూటర్లు ఎక్కువ గ్రామ పంచాయతీల్లో మూలన పడ్డాయి. వీటిని అందుబాటులోకి తీసుకురావాలనే ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు. పల్లెల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం గ్రామజ్యోతి, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేయాలని ఆశయానికి తూట్లు పడుతున్నాయి.

కంప్యూటర్‌లో పూర్తి వివరాల నమోదు..

గ్రామ పంచాయతీల రికార్డులను కంప్యూటర్లలో నమోదు చేశారు. గత నవంబరులో ఈ ప్రక్రియకు తెర తీశారు. పంచాయతీలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలు, తీర్మానాలు, పనుల ప్రగతి అభివృద్ధికి సంబంధించిన ఏంబీ పుస్తకాలు, లే ఔట్‌లు, భవన నిర్మాణ అనుమతులను ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నారు.

ఈ-పంచాయతీ పాలన అందుబాటులోకి వస్తే మీసేవలో లభించే సేవలన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పొందవచ్చు.

సులభతరమైన సేవే లక్ష్యంగా..

గ్రామ పంచాయతీల పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో సులభతరమైన సేవలు గ్రామాల ప్రజలకు వినియోగంలోకి రానున్నాయి. జనన, మరణ ధ్రువపత్రాల పంపిణీతో పాటు ఇతర సదుపాయాలు పొందవచ్చు. మండల, డివిజన్ కేంద్రాలకు వెళ్లకుండా గ్రామంలోని సేవలు అందుబాటులోకి రానున్నాయి.

కామారెడ్డి జిల్లాలో 323 పంచాయతీల్లో..

కామారెడ్డి జిల్లాలో పరిపాలన సౌలభ్యం కోసం 323 పంచాయతీలను 126 క్లస్టర్లుగా విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 3 నుంచి 5 గ్రామ పంచాయతీలున్నాయి. రెండు సంవత్సరాల క్రితం ఒక ప్రైవేట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోని 125 పంచాయతీలకు కంప్యూటర్లు ఇతర సామగ్రి అందజేశారు. దోమకొండ మండలం బీబీపేట గ్రామ పంచాయతీలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలోనే మొదటి ఈ-పంచాయితీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

పకడ్బందీగా అమలు..

పంచాయతీల్లో ఈ-సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బంది చర్యలను ఇక చేపడుతోంది. జీపీ సేవలు పారదర్శకంగా ఉండేందుకు ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నారు.



ఆన్‌లైన్‌లో జీపీల రికార్డులు

జిల్లాలో ఈ-పంచాయతీ సేవలను విస్తృత పరుస్తున్నాం. గ్రామాల్లో పారదర్శక పాలన అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఈ-సేవలను వినియోగంలోకి తీసుకోస్తుంది. దీనికి సంబంధించిన కసరత్తు జిల్లాలో పూర్తయింది. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గతంలో పంపిణీ చేసిన కంప్యూటర్లను వినియోగించాలని ఆదేశాలు జారీ చేశాం. క్లస్టర్ల పరిధిలో కంప్యూటర్ల సహాయకులను నియమించుకోని వారికి వేతనాలు చెల్లించుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు చెప్పాం. నెట్ సౌకర్యంపై వివరాలు సేకరిస్తున్నాం. జిల్లాలోని అన్ని పంచాయితీలకు సంబంధించిన రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేశాం.

- రాములు, జిల్లా పంచాయతీ అధికారి కామారెడ్డి

శ్రీరాంసాగర్‌కు పునాది.. నిజాంషుగర్స్‌కు సమాధి

● సీఎం కేసీఆర్ బూటకపు హామీలతో మోసం ● ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నిరంకుశ పాలన: అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి

బోధన్‌టౌన్: శ్రీరాంసాగర్ పునరుజ్జీవం కోసం పునాది వేస్తున్న సీఎం కేసీఆర్ వంద రోజుల్లో నిజాంషుగర్స్‌ను స్వాధీనం చేసుకుంటామని చెప్పి ఫ్యాక్టరీని సమాధి చేస్తున్నారని అఖిలభారత రైతు కూలీ సంఘ రాష్ట్రకార్యదర్శి వి.ప్రభాకర్ ధ్వజమెత్తారు. పట్టణంలోని తాలుకా రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల గురించి ఆలోచించి ప్రాజెక్టుకు పునరుజ్జీవం కోసం శంకుస్థాపన చేయడం హర్షనీయమని కానీ కార్మికుల గోడు పట్టించుకోకుండా నిజాంషుగర్స్‌ను మూతపెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిజాంషుగర్స్ కర్మాగారానికి చెందిన 2వేల ఎకరాల భూమిపై పెద్దల కన్ను పడిందని అందువల్లే ఫ్యాక్టరీని మూతపెట్టి కుట్ర చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసులు నమోదు చేసిన కేసులను ఎత్తివేస్తానని చెప్పిన కేసీఆర్ ఎంతోమందిపై కేసులను ఎత్తివేయించలేదన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవహరించిన తీరును కేసీఆర్ అవలంభిస్తున్నారని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పిన కేసీఆర్ 10లక్షల మంది దళితుల్లో మూడేళ్లలో కేవలం 1500మందికి మాత్రమే భూములు ఇచ్చారన్నారు. అంకాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని 90ఎకరాల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటికీ హామీని అమలు చేయలేదన్నారు. సింగూరు జలాలు కేవలం జంటనగరాలకు తాగునీటి కోసం వినియోగిస్తున్నారని అది జిల్లాప్రజల హక్కు అని గుర్తు చేశారు. పోచంపాడ్‌లో సీఎం సభకు ప్రైవేటు విద్యాసంస్థలను బెదిరించి బస్సులను తీసుకెళ్లడంతో పాటు ఆర్టీసీ బస్సులను సైతం సభకు తరలించడంతో ఇటు విద్యార్థులు, మరోవైపు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ వస్తే రైతుల ఆత్మహత్యలు ఉండవని చెప్పిన కేసీఆర్ ఇంకా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లానాయకులు బి.మల్లేష్, సుల్తాన్‌సాయిలు, దాల్‌మల్కపోశెట్టి, సీతారాం, పార్టీ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకుడు ప్రభాకర్

కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు

● కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కామారెడ్డిటౌన్: కాంగ్రెస్ పార్టీకి దేశ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ దేశం గురించి, బీజేపీపై అవగాహన రహితంగా అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఎన్నో యేళ్లుగా కాంగ్రెస్ దేశాన్ని పాలించి దేశ సంస్కృతి, సాంప్రదాయాలను అవమాన పరిచారని ఆరోపించారు. బీజేపీ, జనసంఘ్, ఆర్‌ఎస్‌ఎస్ గురించి అనవసరం వాఖ్యలు మాట్లాడటం సిగ్గుచేటని, దేశ ప్రజలు గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికారంలోని వచ్చిన కొద్దికాలంలోనే పీఎం నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని, దేశ అభివృద్ది ఓర్వలేక, బీజేపీ ఎదుగుదలను జీర్ణించుకోలేక అనవసర మాటలు మాట్లాడితే బీజేపీ ఊరుకోదని అన్నారు. ప్రపంచలోనే అన్ని దేశాలు నరేంద్రమోదీ అభివృద్ధి, భారతీయ సంస్కృతిని పొగుడుతుంటే కాంగ్రెస్ మాత్రం అవగాహనరహితంగా మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ వాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. రాబోయే దేశ ఎన్నికల్లో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇక కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ విషయం నాయకులు గమనించి దేశ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. కేంద్రం కోట్ల రూపాయాలను రాష్ట్రానికి ఖర్చు పెడితే కేంద్రం గురించి ఎక్కడా మాట్లాడక పోవడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రదాన కార్యదర్శి నీలం చిన్నరాజులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ తేలు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చింతల రమేష్, నాయకులు నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో పంట ధ్వంసం

● రూ.50వేల విలువగల 15 టన్నుల చెరకు నష్టం

తాడ్వాయి: మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో గ్రామానికి చెందిన ఎస్.బాల్‌రాజు అనే రైతుకు చెందిన చెరకు పంటపై బుధవారం రాత్రి అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. ఈ దాడిలో 15 టన్నుల చెరుకు వరకు నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కొండాపూర్‌లో ఆడవి పందుల దాడిలో ధ్వంసమైన చెరకు పంట

బాన్సువాడలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

బాన్సువాడ: బాన్సువాడ డివిజన్‌లోని ఆయా మండలాల్లో జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్దకోడప్గల్, పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకోని 1 నుంచి 19సం.ల వయస్సు వరకు గల విద్యార్థులకు అల్బెండ్‌జోల్ మాత్రలను వైద్య సిబ్బంది పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రేణుక, హెచ్‌ఈవో సాయిలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న కళాకారులు



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద సభావేదికపై టీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు




ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్


పోలీసుల బందోబస్తు



జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ంవైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలూ తరలొచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు చప్పట్లు, ఈలలతో సభను హోరెత్తించారు. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్




ప్రాంగణంలో పులిహోర తింటున్న రైతులు


తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద స్తంభించిన ట్రాఫిక్


వర్షానికి పరదా అడ్డుపెట్టుకున్న పోలీసులు




సభావేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్


శంకుస్థాపన పనులకు పూజ చేస్తున్న కేసీఆర్

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం


సభా ప్రాంగణంలో ఎండవేడిమికి పేపర్లను అడ్డుపెట్టుకున్న మహిళలు


పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం






ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి


సభలో కేసీఆర్‌కు సన్మానం

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 8.45,8.45,11.30,11.45,2.45,4.00,5.15,7.45,9.45,11.00

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతీమా - కరీంనగర్ 1.50,4.40

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,12.00,2.30,3.15,6.30,9.45,10.45
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎంఈవో

బీర్కూర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని ఎంఈవో నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన ఎస్‌ఎంసీ చైర్మన్ ప్రవీన్‌కుమార్ తో కలిసి బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతు విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తువులను ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైనేజీలను శుభ్రం చేయించాం



యాదగిరి, జీపీ కార్యదర్శి బీర్కూర్

ఆంధ్రజ్యోతి: మీరు ప్రజలకు అందుబాటులో లేరని ఆరోపణలు వస్తున్నాయి?

కార్యదర్శి: నాకు బీర్కూర్‌తో పాటు దుర్కి, బొప్పాస్‌పల్లి గ్రామ పంచాయతీలో అదనపు బాధ్యతలు ఉన్నాయి. దీంతో ఒకే చోట ఉండడం కుదరదు.

ఆంధ్రజ్యోతి: బీర్కూర్‌లో తాగునీటి పైప్‌లైన్ నీరంతా కలుషితమవుతుంది?

కార్యదర్శి: లీకేజీలన్నింటిని సరిచేయిస్తున్నాం. శుభ్రమైన తాగునీటిని అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: బీర్కూర్ గ్రామంలోని వీధులన్నీ చెత్తమయంగా తయారయ్యాయి?

కార్యదర్శి: అలాంటిదేమి లేదు. స్పెషల్ డ్రైవ్ ద్వారా అదనపు కూలీలను ఏర్పాటు చేసి వీధులన్నింటిని శుభ్ర పరుస్తున్నాం. డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వైఎస్సార్, ఇందిరమ్మ కాలనీలలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉంది? దీనిపై మీరు ఏ చర్యలు చేపట్టనున్నారు?

కార్యదర్శి: రెండు కాలనీలలో తాగునీటి సమస్య ఉన్న మాట వాస్తవమే. కాలనీలో ప్రత్యేక బోరును వేయించి సింగిల్ ఫేజ్ మోటార్లను ఏర్పాటు చేశాం. ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

లెన్స్ స్టోరీ

గొయ్యిని పూడ్చండి సారూ!



రోడ్డు పక్కనే ఏర్పడ్డ గొయ్యి

నసురుల్లాబాదు ఎక్స్‌రోడ్డు నుంచి బీర్కూర్ వెళ్లేదారిలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా మైలారం సమీపంలో రోడ్డు పక్కన వరద దాటికి రోడ్డు కోసుకుపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. ఎవరైనా ఇందులో పడితే వారు తీవ్ర ప్రమాదానికి గురి కావడం ఖాయం. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి ఈ గొయ్యిని పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

(-బీర్కూర్)

గ్రామాల్లో వెలగని ‘గ్రామజ్యోతి’

- గాడి తప్పుతున్న గ్రామపంచాయతీల వ్యవస్థ
- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- పల్లెల్లో పడకేస్తున్న పారిశుధ్యం

బీర్కూర్: గ్రామాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామజ్యోతి కార్యక్రమాన్ని రెండు సంవత్సరాల కింద ప్రారంభించింది. దీనికోసం కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు నిధులు కానీ, అధికారాలు కానీ ఇవ్వలేదు. దీంతో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలలోని గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పారిశుధ్యం లోపించడం, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఈ పథకం అబాసుపాలవుతోంది. బీర్కూర్ మండలంలో ఏడు గ్రామ పంచాయతీలు ఉండగా,నసురుల్లాబాద్ మండలంలో పది ఉన్నాయి. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలు అభివృద్ధి బాట పట్టడం లేదు. ఇదిలా ఉండగా గ్రామజ్యోతి కింద ప్రజాప్రతినిధులకు గ్రామాలు కేటాయించినప్పటికి ఆ గ్రామాల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోతున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామజ్యోతి కార్యక్రమం ప్రారంభించి ప్రతీ పల్లెను పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు గ్రామస్థాయిలో ఏడు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలకు చైర్మన్, కన్వీనర్ నలుగురు సభ్యులను నియమించారు. సభ్యులుగా



గ్రామాల్లో దర్శనమిస్తున్న పారిశుధ్యలోపం

వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, కమిటీ ఆర్గనైజర్ గ్రామాభివృద్ధికి చొరవ చూపే ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉంటారు. వీరిపై ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించారు. వీరి పర్యవేక్షణలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామజ్యోతి కింద చేపట్టాల్సి ఉంటుంది. గ్రామాల్లో పారిశుధ్యలోపం, తాగునీటి ఎద్దడి, డంపింగ్ యార్డుల ఏర్పాటు తదితర సమస్యలు గ్రామాల్లో ఎక్కడికక్కడ ఉన్నాయి. ఒక్కో గ్రామపంచాయతీ కార్యదర్శికి నాలుగు, ఐదు గ్రామపంచాయతీల బాధ్యతలు అప్పజెప్పడంతో సరైన సేవలు అందించలేని పరిస్థితిలో వారున్నారు. గ్రామాల్లో ఇంటిపన్నులు, నీటి పన్నులు వసూలు చేసే వారలేక గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించలేక సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. చెత్తరిక్షాలకు రిపేర్లు వచ్చిన, చెత్తను తరలించే వారికి డబ్బులు చెల్లించలేని పరిస్థితి దాపురించింది. దీంతో చెత్తరిక్షాలు మూలనపడి తుప్పుపడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామజ్యోతి కమిటీలకు నిధులను కేటాయించాలని, అధికారాలను ఇవ్వాలని గ్రామజ్యోతి కమిటీల సభ్యులు కోరుతున్నారు.

‘అమరవీరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి’

బీర్కూర్: తెలంగాణ అమరవీరుల స్ఫూర్తి యాత్ర నేడు, రేపు రెండు రోజుల పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలో కొనసాగుతాయని ఈ యాత్రను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలో యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లాలోని బస్వాపూర్ గ్రామంలో ప్రారంభం అవుతుందని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమం జేఏసీ నాయకులు ప్రొ. కోదండరాం ఆధ్వర్యంలో జరుగుతుందని, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు హాజరవుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.



యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కళాశాలల బంద్ విజయవంతం

బాన్సువాడటౌన్/ పిట్లం /బిచ్కుంద/ మద్నూర్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో 9న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టింది. కాగా ఈ కలెక్టరేట్ ముట్టడిలో పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం విద్యాసంస్థల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఏబీవీపీ విద్యార్థి నాయకులు డివిజన్ కేంద్రంతో పాటు ఆయా మండలాల్లోని కళాశాలలకు తిరుగుతూ తరగతులను బహిష్కరించారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ డివిజన్ నాయకులు, ఆయా మండలాల విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కళాశాల తరగతులను బహిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

- ప్రభుత్వానికి సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్

బాన్సువాడ /బీర్కూర్: సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం బాన్సువాడ, బీర్కూర్ మండల కేంద్రాల్లోని ఎంఈవో కార్యాలయంలో ఆయా మండలాల కాంట్రాక్టు ఉద్యోగులు సమావేశం అయ్యారు. అనంతరం జాయింట్ ఆక్షన్ కమిటీ కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 14ను అనుసరించి సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింపచేయాలని, మహిళా ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, 12నెలలు పూర్తి వేతనం, టీఏ, డీఏ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భానుప్రసాద్, శ్రావణ్, సుశీల, అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

నసురుల్లాబాద్‌లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

బీర్కూర్: నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం గ్రామ సర్పంచ్ అరిగె సాయిలు ప్రత్యేక కూలీలను పెట్టి స్పెషల్ డ్రైవ్ చేపట్టి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిలు మాట్లాడుతు గ్రామంలో ఏ వీధిలో ఎలాంటి సమస్య ఉన్న గ్రామపంచాయతీకి వచ్చి నేరుగా సమస్యలను తెలపాలని, వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి సౌందర్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీలను శుభ్రపరుస్తున్న కూలీలు

‘వీఆర్వోల సమస్యలను వెంటనే పరిష్కరించాలి’

బీర్కూర్/బాన్సువాడ: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్వోల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వీఆర్వోల సంఘ ఉపాధ్యక్షుడు హన్మండ్లు డిమాండ్ చేశారు. గురువారం బాన్సువాడ, నసురుల్లాబాద్ మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాల్లో వీఆర్వోలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్లకు అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ మేము పనిచేయాలంటే వీఆర్వో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి రెవెన్యూ రికార్డులను ఆధునీకరించాలని తదితర డిమాండ్లను చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వీఆర్వోలు, డిప్యూటీ తహసీల్దార్ ఉమాలత, ఆర్ఐ వసీం, తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు

సాయిబాబా ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని కల్కి చెరువు కట్టపై గల సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు పవన్‌శర్మ సాయిబాబా మూల విరాట్‌కు అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు సమర్పించిన నూతన వస్త్రాలతో బాబాను అలంకరించారు. భక్తులు మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సలాబత్‌పూర్‌లో కొబ్బరికాయల దుకాణాలకు వేలం

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి సన్నిధానంలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి విక్రయించడానికి టెండర్లను పిలిపించి వేలం వేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం వేలం వేయగా రూ. 3.51లక్షలకు వేలం వేసి సలాబత్‌పూర్‌కు చెందిన వ్యక్తి దుకాణాన్ని దక్కించుకున్నారు. కొబ్బరికాయాలను ఏడాది పాటు విక్రయించుకోవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు. వేలంపాట సందర్భంగా ఆలయ కార్యదర్శి కమిటీ సభ్యులు దరాస్ సంజయ్, వీఆర్వో బాలయ్య, వేణు, కల్పన పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా



నాందేవ్, విద్యుత్ శాఖ ఏఈ, పిట్లం

ఆంధ్రజ్యోతి: వ్యవసాయరంగానికి ఎన్ని గంటల విద్యుత్ అందిస్తున్నారు?
ఏఈ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్‌లో రైతులకు 9గంటల విద్యుత్ సరఫరా వ్యవసాయానికి అందిస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: మండలంలో ఎక్కడైన లో–వోల్టేజి సమస్యలు ఉన్నాయా? లేవా ?
ఏఈ: ఏగ్రామంలో లేదు. గతంలో రాంపూర్, కుర్తి, గౌరారం తండాలో ఉండేవి. నూతన సబ్‌స్టేషన్‌తో సమస్యలు తీరాయి.
ఆంధ్రజ్యోతి: రైతులకు నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్ అందించడం లేదని ఆరోపణలపై ఏమంటారు?
ఏఈ: రైతులు ట్రాన్స్‌ఫార్మర్ కావాలని మీ సేవలో దరఖాస్తులు చేసుకోని, డీడీలు కట్టిన వారందరికి ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తున్నాం. ఆరోపణలు అవాస్తవం.
ఆంధ్రజ్యోతి: ట్రాన్స్‌ఫార్మర్ బిగించడానికి అదనపు డబ్బులు సిబ్బంది తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు?
ఏఈ: ఎవరైనా అదనంగా డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకరండి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటాం.

లెన్స్ స్టోరీ

ప్రమాదకరంగా గుంతలు



రహదారిపై ఏర్పడిన గుంతలు ఇలా..

పిట్లం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పిట్లం గ్రామానికి సమీపంలోనే గత సంవత్సరంలో జాతీయ రహదారిపై కాంట్రాక్టర్ నూతనంగా కల్వర్టు నిర్మించారు. కల్వర్టు వద్ద భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదకరంగా గుంతలు ఏర్పడుతున్నాయి. కొంతమంది వాహనదారులు గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

(-పిట్లం)

రోడ్డు పక్కనే వ్యర్థాలు.. ప్రయాణికుల అవస్థలు

పిట్లం: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం సమీపంలో జాతీయ రహదారి పక్కనే వ్యర్థపదార్థాలను పడవేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పిట్లంలోని చికెన్‌సెంటర్ వ్యాపారులు, కోడిబూరు, వ్య ర్థపదార్థాలు రోడ్డు పక్కనే కుప్పలు, కుప్పలుగా పారవేయడంతో దాని వలనే దుర్వాసనకు గురవుతున్నామని, అనారోగ్యానికి దారి తీస్తుందని పరిసరప్రాంత ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం చెత్తాచెదారం వేయడానికి జాతీయ మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా డంపింగ్ యార్డ్‌ను తవ్వించిన, అవి వృథాగా మారాయి. చెత్త వేయడానికి స్థలాలు లేకపోవడంతో రోడ్ల పక్కనే ఇష్టారాజ్యంగా చెత్త, వ్యర్థ పదార్థాలను వ్యాపారులు పారవేస్తున్నారు. ఈ రోడ్డు గుండా ప్రతి నిత్యం వందలాది సంఖ్యలో ప్రయాణికులు ఈ దుర్వాసన రహదారిలముక్కు మూసుకోని ప్రయాణం కొనసాగిస్తున్నారు. కేంద్రప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో స్వచ్ఛ-భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యంతోనే, ఎవరు పట్టించుకోకపోవడంతోనే రహదారి పక్కన గబ్బు వాసన వెదజల్లుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



జర దేఖో!!

పిట్లంలో రోడ్డు పక్కనే వ్యర్థ పదార్థాలు ఇలా..

బోనాలకు ముస్తాబవుతున్న బారడి పోచమ్మ ఆలయం

పిట్లం: మండల కేంద్రంలోని బారడి పోచమ్మ ఆలయాన్ని నిర్వాహకులు బోనాల పండుగకు వైభవంగా ముస్తాబు చేస్తున్నారు. 13న ఆలయం వద్ద బోనాల ఊరేగింపు నిర్వహించనున్నామని, ఈ పండుగకు ముఖ్య అతిథులుగా ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే రానున్నారని, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంపీటీసీ జగదీష్ తెలిపారు.



బోనాలకు ముస్తాబు చేస్తున్న ఆలయం

ఆరుబయటే మండల పరిషత్ సిబ్బంది

● ఉదయం పదకొండు గంటలైనా తెరుచుకోని కార్యాలయం

మద్నూర్: మండల పరిషత్ కార్యాలయం 11గంటలైన తెరుచుకోకపోవడంతో సిబ్బంది, ప్రజలు కార్యాలయం ఆవరణలో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం తాళం తీయకపోవడంపై పలువురు ఆరోపిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన తాళం చెవులు అటెండర్ వద్ద ఉంటాయి. ఆయన ప్రతీరోజు 10 గంటల లోపే కార్యాలయం తాళం తీయాల్సి ఉంటుంది. కానీ గురువారం 11గంటలైన కార్యాలయం తెరుచుకోకపోవడంతో ప్రజలు, సిబ్బంది ఆందోళన చెందారు. ఎంపీడీవో నాగరాజుతో పాటు అటెండర్ సైతం గొర్రెల వెరిఫికేషన్‌కు బాన్సువాడకు వెళ్లడం తాళంచెవులు ఇతర సిబ్బందికి ఇవ్వకుండా తీసుకెళ్లడం వల్ల కార్యాలయం తెరవలేదని తెలిసింది. కార్యాలయానికి వచ్చిన సిబ్బంది, ఎంపీడీవోకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో బాన్సువాడ నుంచి వచ్చేసరికి ఆలస్యమైనట్లు తెలిసింది. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కార్యాలయం మూసి ఉండడంతో తిరిగి వెళ్లిపోయారు.



మండల కార్యాలయం తాళం తీయని దృశ్యం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

మద్నూర్: మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థలో ఇంటర్ విద్యార్థిని మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకుందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ఆ విద్యాసంస్థలపై చర్యలుతీసుకోవాలని ఉప తహసీల్దార్ ప్రమోద్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వానికి తెలియజేయాలని వినతిపత్రంలో కోరారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ..

అమరవీరుల స్ఫూర్తియాత్ర వాల్‌పోస్టర్లను జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బాలు ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అమరవీరుల స్ఫూర్తి యాత్ర నేటినుంచి జరగనుందని, కామారెడ్డి జిల్లా బస్వాపూర్‌లో ప్రారంభమై బాన్సువాడలో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, బాలు, గణేశ్, కళ్యాణ్, ప్రవీణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ప్రతీ ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డు ఉండాలి'

బిచ్కుంద: గ్రామం పరిశుభ్రంగా ఉండడానికి ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఎంతో అవసరం అని ఎంపీడీవో సాయిబాబా అన్నారు. గురువారం మండలంలోని సిర్‌సముందర్ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం వల్ల గ్రామానికి, ప్రజలకు కలిగే ఉపయోగాలను ఎంపీడీవో సాయిబాబా వివరించారు.

మండల అధికారులతో సమావేశం..

బిచ్కుంద మండలంలోని గ్రామాలలో ప్రతీ ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకునేవిధంగా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని ఎంపీడీవో సాయిబాబా అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఐహెచ్ఎల్ వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో సాయిబాబా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ శాతం చాలా తక్కువగా ఉందని, ప్రజలను చైతన్యవంతం చేయడానికి అధికారులు సిబ్బందితో చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోవర్ధన్, ఏపీవో సురేష్, ఏపీఎం నాగరాజు, ఎంఈవో బాబురావు, ఏవో పోచయ్య, తదితర శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

గ్రామగ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం

మద్నూర్: పల్లెపల్లెకు కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సాయిలు కార్యకర్తలకు సూచించారు. గురువారం పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుకునేవిధంగా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మండల పార్టీ సమావేశం అనంతరం బీజేపీ నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవాలని తహసీల్దార్ ధన్వాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావ్ పటేల్, కద్రెవార్ రాములు, జుక్కల్ ఇన్‌చార్జి కంటెట్టి శ్రీనివాస్, తెప్ప తుకారం కృష్ణపటేల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

నిజాంసాగర్: మండలంలోని 17గ్రామపంచాయతీల పరిధిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన మాత్రలను గురువారం మండల వైద్యాధికారి డా. నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు మాత్రలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. గ్రామాలలో అందుబాటులో లేని పిల్లలకు 23న మాత్రలను వేస్తామన్నారు. డా. మల్లేషం, సరోజన తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మాత్రలను వేస్తున్న వైద్యాధికారి

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఏ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్‌ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. **ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?**
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. **కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?**
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. **మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?**
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. **రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?**
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. **గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?**
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. **జిప్సం రసాయన నామం?**
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. **హైపో రసాయన నామం?**
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. **కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?**
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. **గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?**
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. **ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?**
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. **అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?**
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. **మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?**
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. **రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----**
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. **-273.2°C వద్ద పదార్థ రూపం?**
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. **గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?**
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. **ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?**
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. **వెల్లుల్లి వాసనకు కారణం?**
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. **పెట్రోలియం దొరికే ప్రాంతం?**
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. **గాసోలిన్ అంటే?**
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. **చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?**
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. **మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?**
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. **నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?**
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. **పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?**
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. **కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. **ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. **ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?**
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. **టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?**
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. **హెయిర్ సాల్ట్ రసాయన నామం?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. **ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?**
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. **ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?**
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్
31. **మైలతుత్తం రసాయన నామం?**
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. **ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?**
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. **యూరియా రసాయన నామం?**
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. **LSD అంటే?**
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. **Taxol అనే రసాయనం ఒక**
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. **యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం**
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. **సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?**
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. **గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు**
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. **సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?**
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. **లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?**
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. **కింది వాక్యాల్లో ఏది సరైనది?**
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. **కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?**
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. **కింది రసాయనాలను పరిశీలించండి**
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. **ఆర్డీఎక్స్‌కు మరో పేరు?**
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సేన్ డి) సైక్లోనైట్
45. **మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?**
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. **కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?**
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. **కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది**
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. **మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?**
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. **అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?**
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. **ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?**
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

కస్టమ్ మిల్లింగ్ రైస్ సకాలంలో అందజేయాలి

● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పౌరసరఫరాల కమిషనర్ ఆదేశం



వీసీలో పాల్గొన్న జేసీ తదితరులు

కామారెడ్డి: రైస్‌మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను సకాలంలో ప్రభుత్వానికి అందజేసే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్లు చూడాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్ ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, రైస్‌మిల్లర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో దీపం కనెక్షన్ల వివరాలు, రేషన్‌లో నిత్యావసర వస్తువుల సరఫరా, మొబైల్ ఫీడింగ్ వంటి విషయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సత్తయ్య, డీసీఎస్‌వో రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల లింగం, జిల్లాలోని రైస్‌మిల్లర్లు, సంబంధిత మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు భాస్కర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కవులు సమాజానికి కాపలాదారులు

● తెలంగాణ రచయితల వేదిక కవి సమ్మేళనంలో వక్తలు

కామారెడ్డి టౌన్: కవులు సమాజానికి, ప్రజల కలలకు కాపలాదారులని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్, కవులు, రచయితలు సుమిత్రానంద్, డాక్టర్ ఎస్‌కేరషీద్, రామమూర్తి, గంగాప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో అన్యాయాన్ని రూపుమాపే క్రమంలో కవుల కలాలు నిజాయితీ, నిబద్ధతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలిచి రచనలు చేసినప్పుడే ఆ కవి సమాజ హృదయంలో నిలుస్తాడన్నారు. కవిత్వం ఒక సామాజిక బాధ్యతని వారీ సందర్భంగా పేర్కొన్నారు. కవి క్రాంతిదర్శిగా సమాజాన్ని దర్శించి, మార్గనిర్దేశం చేయాలన్నారు. నాగభూషణం, పీతాంబర్, రాంచంద్రం, శేషారావు, తిరుపతిరావు, బుక్‌ఫెయిర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యసంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి

● కేంద్ర వ్యవసాయ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల బృందం

నిజాంసాగర్: తెలంగాణ జిల్లాలోని 31 జిల్లాల్లో మత్స్యసంపద పెంపొందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని కేంద్ర వ్యవసాయ ఫైనాన్స్ కార్పొరేషన్ అదికారుల బృందం నాయకుడు డా.శీనప్ప తెలిపారు. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని అధికారుల బృందం గురువారం సందర్శించింది. ఈ కేంద్రంలో చిరు చేపపిల్లలను పెంచేందుకు అనువుగానున్న స్థలాలను పరిశీలించారు. ఈ కేంద్రానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అధ్యయనం చేసి, తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక పంపనున్నామన్నారు. తెలంగాణలో 31 జిల్లాలకుగానూ తొమ్మిది జిల్లాల్లో జల వనరులను పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం చేపపిల్లల డిమాండ్ పెరుగుతున్నందున ప్రభుత్వం వీటిని పెంచేందుకు ప్రాధాన్యతనిస్తుందని ఆయన పేర్కొన్నారు. చేపపిల్లలను పెంచేందుకు అన్ని వసతులున్న కేంద్రంలో మత్స్యకార్మికులకు శిక్షణనిచ్చేందుకు సిఫారసు చేస్తామన్నారు. నిజాంసాగర్ చేపపిల్లల కేంద్రంలో గ్రౌండ్ వాటర్‌తో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, దీనికి తగు మరమ్మతులు చేసేందుకు నివేదిక పంపుతామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో మత్స్యకార్మికులు వేటాడిన చేపలను విక్రయించేందుకు సహకార సంఘాన్ని పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమీక్ష జరిపి, మత్స్యకార్మికుల ఉద్ధరణకు అవసరమయ్యే పథకాలను అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యసంపద పెంచడంతోపాటు సంబంధిత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థిక వనరులు సమకూరుస్తుందన్నారు. నిజాంసాగర్ చేప విత్తన కేంద్రంలో అధికారుల బృందం బేస్‌లైన్ సర్వేను నిర్వహించారు. అనంతరం మత్స్యకార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిజాంసాగర్‌లో రొయ్య సంపద తమ జీవనోపాధికి తోడ్పడిందని ఈ సందర్భంగా అధికారుల బృందానికి మత్స్యకార్మికులు తెలిపారు. ప్రభుత్వం వందశాతం రాయితీపై విడుదల చేసిన చేపపిల్లలు పెరిగి పెద్దవై దాదాపు ఒక్కో కార్మికుడు లక్ష రూపాయల నుంచి లక్షాయాభై వేల ఆదాయం పొందామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చేపపిల్లలను ఉత్పత్తి చేసేందుకు నిధులను సమకూర్చుకోవాలని అధికారిణి సూచించారు. అధికారుల బృందంలో డా.జాగీర్దార్, డా.బస్వరాజ్, డా.కృష్ణారావు, జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమ, ఎఫ్‌డీవో డోల్‌సింగ్‌తోపాటు నిజాంసాగర్ మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘ ఉపాధ్యక్షుడు బోయి రాములు, మత్స్య కార్మికులు ఉన్నారు.



మత్స్య కార్మికులతో మాట్లాడుతున్న అధ్యయన బృందం

మత్స్యకార కుటుంబాలను ఆదుకుంటాం

● జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమ

గ్రామాల్లోని నిరుపేద మత్స్యకార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమ అన్నారు. మండలంలోని అచ్చంపేట్ చేపల విత్తన ఉత్పత్తి కేంద్రంలో నిర్వహించిన సహకార సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, మత్స్యకార్మిక కుటుంబాలను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 31కోట్లు అవసరముందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, 23 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందన్నారు. మత్స్యకార్మికులకు ద్విచక్ర వాహనాలు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మత్స్యకార్మికులు రిజర్వాయర్‌లో పట్టిన చేపలను విక్రయించేందుకు నాలుగు చక్రాల వాహనాలు అందజేయనుందన్నారు. తెప్ప, వలలు రాయితీపై మత్స్యకార్మికులకు మంజూరుచేస్తుందన్నారు. ప్రోగాం కోఆర్డినేటర్ చిన్నప్ప, బృందం సభ్యులు డా.బస్వరాజ్, కృష్ణారావు, జాగీర్దార్, ఎఫ్‌డీవో డోల్‌సింగ్, మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు బోయి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారు

● ప్రతీ పిల్లాడికీ నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలి ● కలెక్టర్ సత్యనారాయణ



కామారెడ్డి బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య తదితర అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఎక్కువగానుంటుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు మాత్రలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం రెండుసార్లు ఫిబ్రవరి 10, ఆగస్టు 10 తేదీల్లో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండాజోల్) అందించడం జరుగుతుందన్నారు. పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారని, దీని కారణంగా బలంగా ఎదగకపోవడంతో చదువు తదితర రంగాల్లో రాణించడం కష్టంగా ఉంటుందన్నారు. పిల్లలు పోషకాహారం తీసుకుని, ఆరోగ్యంగా ఉండడం ఎంతైనా అవసరమన్నారు. డీఈవో మదన్‌మోహన్, డీఎంహెచ్‌వో మధుశ్రీ, ఎన్‌డీడీ పీవో రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్, హెచ్‌ఎం ఆర్.శివనాగేశ్వరి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి నూతన వెబ్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార సాంకేతికత కోసం నూతన వెబ్‌ను ఐటీఎన్‌సీ ద్వారా జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రాన్ని కలెక్టరేట్‌లో ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గురువారం తన చాంబర్‌లో ఐటీఎన్‌సీ బృందం కలుసుకున్నప్పుడు వారితో మాట్లాడారు. అన్ని శాఖల సమగ్ర సమాచారం, ప్రజా ఫిర్యాదులు, సంక్షేమ పథకాల అమలు, వివాహ ధ్రువీకరణ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ల్యాండ్ రికార్డులు, పించన్లు తదితర సమగ్ర సమాచారం జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాల, డీఆర్డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఐటీఎన్‌సీ బృంద సభ్యులు సత్య, మనోరంజన్, డీపీవో రాములు, అధికారులు పాల్గొన్నారు.

టీఎస్ ఐపాస్ ద్వారా అనుమతులు వెంటనే జారీ చేయాలి

టీఎస్ ఐపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న యువతకు అనుమతులు వెంటనే జారీ చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అదేశించారు. గురువారం తన చాంబర్‌లో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టీఎస్ ఐపాస్‌లో పొల్యూషన్, టీఎస్ ఐఐసీ, పంచాయతీరాజ్, ఎన్‌పీడీసీఎల్, ఫ్యాక్టరీస్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గ్రౌండ్ వాటర్, డీఐసీ కామారెడ్డి, కలెక్టరేట్ కలిపి మొత్తం శాఖలు పని చేస్తున్నాయన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా 46 యూనిట్లకు వివిధ శాఖల ద్వారా 137 అనుమతులు ఆన్‌లైన్ ద్వారా జారీచేశామన్నారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్ ద్వారా ప్లాంట్, మిషనరీలకు 25 లక్షలు, మాన్యుఫ్యాక్చరింగ్ ఎంటర్‌ప్రైజెస్‌కు 10లక్షల రూపాయల వరకు అనుమతులు మంజూరుచేస్తున్నామన్నారు. టీ ప్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 35 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అదనంగా మరో పది శాతం లభిస్తుందన్నారు. టీఎస్ ఐఐసీ ద్వారా ఇండస్ట్రియల్ పార్కుకు భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోనూ, ఆటోనగర్‌కు కామారెడ్డిలో భూమిని గుర్తించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, టీఎస్ ఐఐసీ లక్ష్మణరావు, కామారెడ్డి లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, డీటీసీటీవో జలేందర్ రెడ్డి, డీపీవో రాములు, ఏసీటీవో జయమోహన్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరైన నష్టపరిహారం అందేలా చూస్తాం

● జాయింట్ కలెక్టర్ సత్తయ్య

సదాశివనగర్ రూరల్: సోలార్ పవర్ హైటెన్షన్ విద్యుత్ టవర్ల ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిధంగా చూస్తామని జేసీ సత్తయ్య అన్నారు. మండలంలోని పద్మాజివాడి, మోడెగాం గ్రామాల్లో హైటెన్షన్ లైన్ టవర్లను గురువారం పరిశీలించారు. ధర్మారావుపేట్‌లో హైటెన్షన్ లైన్ టవర్ల ఏర్పాటులో భూములు కొల్పోయిన రైతులకు నష్టపరిహారం సరిగ్గా అందలేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మేరకు ఆయన గురువారం పరిశీలించారు. త్వరలో సరైన నష్టపరిహారం అందే విధంగా చూస్తానని రైతులకు హామీనిచ్చారు. తహసీల్దార్ అమీన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.